
# వాణి

తెలుగు అసోసియేషన్ సిడ్నీ

సంపుటి 50 సంచిక 129 జూలై 2020


**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



శ్రీ ఉజ్జయిని మహంకాళి

# విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**.......................................................................1

సెక్రెటరీ రిపోర్ట్ – **వాణి మోటమఱ్ఱి** .......................................................................2


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు.......................................................................6

వాహిని సాహితీ సదస్సు –సమీక్ష -.................. .......................................................................10

వంగూరి విశేషమ్ - చిట్టెన్ రాజు వంగూరి .......................................................................14

తెలుగు సాహిత్య వైభవమ్ – రంగారావు పెయ్యేటి.......................................................................19

లక్ష్మీంక్షీర సముద్ర రాజ తనయామ్ - లలిత రాంభొట్ల.......................................................................22

వనితామండలి సమీక్ష - విజయ గొల్లపూడి.......................................................................26

దశావతారములు - విజయ చావలి.......................................................................28

గుర్తుకొస్తున్నాయి – వంశీరామరాజు.......................................................................35

నా భాష నా ఉనికి - సతీష్ బాబు వరదరాజు.......................................................................40

సంగీత రచనలు సాహిత్య సౌరభాలు - పద్మ మల్లెల.......................................................................42

మహిమ - డి. కామేశ్వరి.......................................................................46

పాట నేర్చుకుందామా పాడుకుందామా.......................................................................56

కనూ కక కలు - సరసి సరస్వతుల.......................................................................58

హార్ట్ టచింగ్ పంచ్ ఏది - శ్రీదేవి పెయ్యేటి.......................................................................61

తండ్రి మనసు - తెన్నేటి శ్యామకృష్ణ.......................................................................63

బాలవాహిని .......................................................................65

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగు వాహిని పాఠకులకు సవినయ నమస్సులతో జూలై నెల పత్రిక అందిస్తున్నాము. గత నెలలో నిర్వహించిన తెలుగువాహిని సాహితీ సదస్సుకు అపురూపమైన స్పందన లభించింది. కేవలం సిడ్నీ నుంచే కాక భారతదేశం, అమెరికా, సింగపూర్, మారుషియస్ దేశాలనుంచి కూడా ఈ సదస్సుకు హాజరై ఐదుగంటలకు పైగా జరిగిన తీరు పలువురి ప్రశంశలు అందుకుంది.

ఒకనాటి కల ఇలా తెలుగుసాహితీ సదస్సు రూపంలో కనులముందు అచ్చతెలుగులో తెలుగు భాషకు పట్టం కట్టినపుడు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. వాహిని రెండవ సాహితీసదస్సు కు హాజరై జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి అభినందన మందారమాలలు.

భాషలో భావం పొదిగినపుడు, పదాలకు కొదవేముంది. ప్రతి పదం వచ్చి నన్ను నీ కవితలో తీసుకో, ఊహా ముందు నన్ను నీ కథలో పెట్టుకో అని పోటీ పడును కదా. భాష పరిధి పెరిగి పలువురి నాలుకపై నాట్యమాడిన వేళ సూర్యచంద్రులున్నంతవరకు తెలుగు సజీవమై అలరారును కదా.

ప్రముఖ రచయిత్రి డి.కామేశ్వరి గారు 'మహిమ' నవలను మన వాహినిలో సీరియల్ గా ప్రచురించుకోవడానికి అనుమతిని ఇచ్చారు. వారికి ధన్యవాదాలు.

మన సిడ్నీ తెలుగు అసోసియేషన్ మరియు ప్రపంచం నలుమూలలా విస్తరించియున్న పలు తెలుగు సంఘాలు ఏకమై చేస్తున్న వినూత్న ప్రయత్నం. మూడు రోజుల తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలతో రూపుదిద్దుకుంటున్న అంతర్జాల కళావేదిక జూలై 24, 25, 26 తేదీలలో జరుగనున్నది. మీరందరూ తప్పక హాజరు కాగలరని ఆశిస్తున్నాము.

ఆషాఢమాసంలో తెలుగునాట జరుపుకునే బోనాల ఉత్సవం సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ముఖచిత్రం ఈ నెల వాహిని పై మీకు దర్శనమిస్తున్నారు. శుభప్రదమైన శ్రావణమాసం జూలై 23 వ తేదీన మొదలవుతోంది. 31వ తేదీన మహిళలంతా భక్తి, శ్రద్ధలతో జరుపుకునే వరలక్ష్మీ వ్రతం. మనందరిపై ఆ మహాలక్ష్మీ అమ్మవారి కరుణా కటాక్షాలు కురవాలి, అష్టలక్ష్మి అమ్మవార్ల ఆశీస్సులు మనందరికీ అందాలనీ కోరుకుంటూ.....

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**


**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమర్రి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475



కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్



శ్రీని పిల్లమర్రి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear STA Members and friends,

We have talked about the Software Tools that are keeping us close and busy with work, friends and families near & far. STA is no different. Due to COVID situation, all the regular activities where we meet in person have been cancelled recently. Hence we embarked on Virtual Events as well to Stay Safe and maintain Social distancing.

The first of the series, Sahithi Sadassu which was conducted through a Zoom session on 20th June'20 was a huge success. An Event which was planned for 3 hours went over 5 hours with lots of enthusiastic speakers from around the globe. The credit goes to Smt. Vijaya Gollapudi, Convenor, Vahini magazine, for her hard work in planning the event and executing it. You can see complete details of Sadassu in the following pages.

The next Zoom session was organized by Smt Shoba Vennelakanti, Convenor, Vanitha Mandali. She has invited Ms. Courtney Maher, an Accredited Exercise Physiologist for an online exercise session on 27th June'20. Ms. Courtney showed series of upper and lower exercises and stretches which are beneficial to almost anyone. All the participants were encouraged to try those exercises along with her. The session ended with Q&A. Participants were all happy and enjoyed the hour long physical exercise.

**STA Vanitha Mandali** is planning to organize this year's Cancer Council Australia's Biggest Morning Tea event by hosting a series of online talks or events relating to Health, Social and Recreational topics. The first of the series is an Online Health Talk. Our Guest Speaker, Dr. Shankar Vadali will speak about "Post Covid Depression" on 11th July'20, 4 to 5pm AEST. **These sessions are offered free of charge** to all STA members and their families. Stay tuned for our next session announcements.

**Click the LINK below for your donations:**

https://www.biggestmorningtea.com.au/fundraisers/STAVanithaMandali/sta-vanitha-mandali--s-morning-tea

World Telugu Cultural Fest 2020 is an Online Cultural Festival designed to promote Indian Culture and Heritage on a global scale. The purpose is to bring all the scattered Indians across the globe together and to provide them an opportunity to exhibit their talents that echo the message of unity around the globe with one voice "ONE WORLD ONE FAMILY". The motto behind organizing this online event is to inculcate the spirit of our Culture, Arts and Heritage among the native Indian citizens who are now living in various corners across the globe. This festival is designed with an array of fascinating traditional competitions to bring back the memories from childhood.

STA is joining 40+ Telugu Associations around the globe for "World Telugu Cultural Fest 2020". Please encourage your children to register and take part in various competitions. You can participate too. Once again, this is also an online event from 24th to 26th July'20. Registrations close by 21st July'20.

Registration Link: tiny.cc/WTCFReg20

For more information, see the flyers in later pages.

- Let us welcome the following New Life Members:
    - Jayaprada Vutukuru
    - Rajesh Deepa Kiran Bagepalli
    - Narendra Kamalapuri
    - Chensu P Krishnan
    - Rajesh Balumuri
    - Kumar Raju Konduru
    - Nalini Kanumury

Best Regards,

Vani Saradhi Motamarri,

Secretary, Sydney Telugu Association

❖❖❖❖❖`

## బోనాలు

**తెలుగునాట అమ్మవారిని ఆషాఢమాసము లో పూజించే పండుగలలో బోనాలు గురించి తెలుసుకుందాము**

**ముఖ్యంగా సికింద్రాబాద్, హైద్రాబాద్, తెలంగాణా, రాయలసీమ ఈ ప్రాంతాలలో జరుపుకుంటారు.**

**భోజనం పదానికి వికృతి పదం బోనం. స్త్రీలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం కలిపి మట్టి లేదా రాగి కుండలలో ఉంచి తలపై పెట్టుకుని డప్పు, ఆటగాళ్ళని తోడుగా తీసుకుని ఊరేగింపుగా గుడికి వెడతారు. ఈ బోనాల కుండలను చిన్న వేప రెబ్బలతో, పసుపు, కుంకుమ తో అలంకరించి వాటిపై ఒక దీపం ఉంచుతారు.**

**మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంకరిస్తారు. సింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం ఆషాఢమాసంలో చాలా రద్దీగా ఉంటుంది భక్తులతో.  ఈ ఆలయం 191 సంవత్సారాలకు పైగా పురాతనమైనది. లక్షల సంఖ్యలో ఆరాధకులు ఆషాఢ జాతరకు  తరలి వస్తారు.**

**ఈ దేవాలయం ప్రత్యేకంగా బోనాలు పండగకు ప్రసిద్ధి చెందినది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి సమర్పించిన బంగారు బోనంతో పాటు 1008 బోనాలు కూడా సమర్పించారు. దీనికి యూనివర్సల్ రికార్డు సొంతం అయ్యింది**

**అమ్మవార్లకు బోనాలు సమర్పిస్తే ఎలాంటి బాధలు ఉండవని, రాజ్యం సుభిక్షంగా ఉంటుదని నమ్మకం. తమ కుటుంబాలను చల్లగా చూడాలని మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి, బోనం సమర్పించడం ఆనవాయితీ. ఆషాడంలోనే కాకుండా కొన్ని ప్రాంతాల్లో శ్రావణంలో కూడా జరుపుకుంటారు. గోల్కొండ బోనాలతో ఈ బోనాల జాతరలు ప్రారంభమవుతాయి.**

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖



www.facebook.com/sydneytelugu
www.sydneytelugu.org
WORLD TELUGU CULTURAL FEST 2020
ప్రపంచ తెలుగు సాంస్కృతిక మహోత్సవం
World Telugu
CULTURAL FEST 2020
ప్రపంచ తెలుగు
సాంస్కృతిక మహోత్సవము
ప్రపంచ ప్రవాస తెలుగువారందరూ ఒక్కటిగా... తెలుగు భాష వైభవాన్ని చాటేందుకు కలసికట్టుగా
Registration Link :
tiny.cc/WTCFReg20
Dates :
JULY 2020
24, 25 & 26
World Telugu Cultural Fest
తెలుగు మహోత్సవాన్ని పునస్కరించుకొని
ఏర్పాటు చేసిన కార్యక్రమాలు
సౌందర్యలహరి
తెలుగు వెలుగు
తెలుగు పద్యాలు, సామెతలు వివరణ,
పరభాష లేకుండా పలుకు, తెలుగు కవితా గానం,
చందమామ కథలు
రాగ మంజరి
జానపద , శాస్త్రీయ, సినిమా, లలిత గీతాలు
నాదామృతం
వీణ, మృందంగం, వయోలిన్, ఫ్లూట్, గిటార్, కీ బోర్డ్
అందెల రవళి
జానపద, శాస్త్రీయ, పాశ్చాత్య , ఫ్రీ స్టైల్ నృత్యాలు
కళాకృతి
రంగవల్లి, కళలు (నేయిల్ ఆర్ట్, పేపర్ ఆర్ట్, కుట్టు అల్లికలు),
బంకమట్టి అచ్చులు, సైకత శిల్పాలు, చిత్ర లేఖనం, వ్యంగ్య చిత్ర లేఖనం
రంగస్థలం
ఏక పాత్రాభినయం, మూకాభినయం,
ఇద్దరు లేదా ముగ్గురితో సన్నివేశ నటన
భువన విజయం
For all Age Categories
Collaboration with
40+ TELUGU
ASSOCIATIONS WORLD WIDE
TAAI
ఆస్ట్రేలియా తెలుగు సమితి సిడ్నీ
SAUDI TELUGU ASSOCIATION
Telugu Association China
FRANCE TELUGU ASSOCIATION
Any information please contact: worldteluguculturalfest@tana.org || Vani Motamarri: secretary@sydneytelugu.org, +61 418184111
Telugu Association INC. Sydney, Executive Committee
President: SATEESH BV RAJU || Vice President: MADHU BYREDDY
Secretary: VANI MOTAMARRI || Treasurer: MURTHY VOLETI
EC Member: Mohan Kumar Parasu || Hari Kolluri || Raj Gunnam
Apex Dental Centre
NSW Multicultural NSW
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantipudi, Mortgage Broker & Tax Agent Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirchi Masala INDIAN CUISINE
blu ginger
Swagath
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
SoftLabs
Rainbow Dental Practice
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Family Care GP
Sweet UTSAV
RAY Finance Group
Dosa Hut



## అథ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

31.

నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ!

న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే || 31 ||

కేశవ! = ఓ కేశవా!

విపరీతాని = విపరీతములైన (అశుభసూచకములైన)

నిమిత్తాని చ= శకునములను గూడ

పశ్యామి = చూచుచున్నాను.

అహవే = యుద్ధమునందు

స్వజనమ్ = స్వజనులను

హత్వా = చంపి

శ్రేయః, చ = (ఎట్టి) శ్రేయస్సును కూడ

న, అనుపశ్యామి = చూడలేకున్నాను.

ఓ కేశవా! నాకు పెక్కు అపశకునములు గోచరించుచున్నవి. యుద్ధమున ఆత్మీయులను వధించుటచే నాకు ఎట్టి మంచియు కలుగునని అనిపించుట లేదు. (ఎడమకన్ను అదురుట, నక్కలు కూయుట, గ్రద్దలు, కాకులు అప్రదక్షిణముగ, అనగా ఎడమ నుండి కుడికి సంచరించుట వంటివి అపశకునములుగా పేర్కొన బడినవి.)

32.

న కాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ |

కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవితేన వా || 32

కృష్ణ = ఓ కృష్ణా!

విజయమ్ = విజయమును

న, కాంక్షే = (నేను) కోరుట లేదు.

చ, రాజ్యమ్, న = మరియు రాజ్యమును సైతము కోరను

సుఖాని, చ = సుఖములను కూడ కోరుట లేదు.

నః = మాకు

రాజ్యేన = రాజ్యముతో

గోవింద = ఓ కృష్ణా!

కిమ్ = ఏమి ప్రయోజనము?

వా = లేక

భోగైః = భోగములతో గాని

జీవితేన = జీవితముతో గాని

కిమ్ = ఏమి ప్రయోజనము?

ఓ కృష్ణా! నాకు విజయము గాని, రాజ్యము గాని, సుఖములు గాని అక్కరలేదు. గోవిందా! ఈ రాజ్యము వలన గాని, భోగముల వలన గాని, ఈ జీవితము వలన గాని ఏమి ప్రయోజనము?

అర్జునుడికి తీవ్రమైన అంతర్మథనం ప్రారంభమయింది. యుద్ధం చెయ్యబోతున్నది బంధుమిత్రులతో, పూజ్యగురువులైన ద్రోణాచార్య, కృపాచార్యాదులతో, పితామహులైన భీష్మునితో, మేనమామలైన శల్యాదులతో, మామలైన ద్రుపదాదులతో, మనుమలతో, స్యాలకులైన ధృష్టద్యుమ్నాదులతో, ఇంకా అందరూ తనకు కావలసిన వారే అయిన స్వజనులతో. అటువంటప్పుడు వారే లేకపోయిన నాడు ఈ రాజ్యం వల్ల గాని, ఈ భోగాల వల్ల గాని, అసలు ఈ జీవితం వల్ల గాని ప్రయోజనమేముంది? ఈ ఆలోచనలతో అర్జునుడికి తీవ్రమయిన వైరాగ్యం వచ్చేసింది. 'గాః ఇంద్రియాణి విందతీతి గోవిందః' 'సర్వేంద్రియ సాక్షి ఐన నీవే నా ఐహికఫల వైరాగ్యానికి గురువువు' అని తెలపడానికే అర్జునుడు గోవిందా అని సంబోధించాడు.

'హే కృష్ణ' అని సంబోధించడం వలన, 'వాసుదేవే మనో యస్య జపహోమార్చనాదిషు| తస్యాన్తరాయో మైత్రేయ! దేవేన్ద్రత్వాదికం ఫలం' అను వచనానుసారము పరమేశ్వరుని యందు భక్తికి యంతరాయములగు విజయ, రాజ్యాదులను హరించుటయే నీకు గల యనుగ్రహమని సూచించి, 'యస్యానుగ్రహ మిచ్ఛామి తస్య విత్తం హరామ్యహం' అను భగవద్వచనాను సారము విజయరాజ్యాదులను నీ యందు గల భక్తికి అంతరాయములని ఆలోచించి కూడా వాటిని కోరటల్లేదు అని చెప్పడానికి 'న కాంక్షే విజయం' అని పలికాడు.

వైరాగ్యం కలిగిన వారికే బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించాలని ఒక శాస్త్రనియమం వుంది. ఏది ఏమైనా యుద్ధరంగంలో అర్జునుడికి అటువంటి తీవ్రమైన విరక్తి, వైరాగ్యం కలిగాయి. అందుకే ఇదివరకెప్పుడూ అర్జునుడికి బ్రహ్మజ్ఞానాన్ని బోధించని కృష్ణుడు, అదే సరయిన సమయంగా భావించి ఉపనిషత్తులలో నిక్షిప్తమై వున్న బ్రహ్మజ్ఞానాన్ని అతడికి బోధించడం జరిగింది.

33.

యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ |

త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాంస్త్యక్త్వా ధనాని చ || 33 ||

యేషామ్, అర్థే = ఎవరి కొరకైతే

రాజ్యమ్ = రాజ్యము

భోగాః = భోగములు

సుఖాని, చ = సుఖములును

నః = మాకు

కాంక్షితమ్ = అభీష్టమో

తే = వారును

ఇమే = వీరును

ధనాని = సంపదల పైనను

చ = మరియు

ప్రాణాన్ = ప్రాణముల పైనను

త్యక్త్వా = (ఆశలను) వదలుకొని

అవస్థితాః = నిలిచి యున్నారు.

మనము ఎవరికై ఈ రాజ్యమును, భోగములను, సుఖములను కోరుకొనుచున్నామో, వారే ధనప్రాణముల యెడ ఆశలు వదలుకొని యుద్ధమునకు వచ్చియున్నారు.

34.

ఆచార్యాః పితరః పుత్రాస్తథైవ చ పితామహాః |

మాతులాః శ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధివస్తథా || 34 ||

ఆచార్యాః = గురువులు

పితరః = పినతండ్రులు, పెదతండ్రులు

పుత్రాః, చ = కుమారులును

తథా, ఏవ = అట్లే

పితామహాః = తాతయు

మాతులాః =మేనమామలు

శ్వశురాః = పిల్లనిచ్చిన మామలు

పౌత్రాః = మనుమలు

శ్యాలాః = బావమరుదులు

తథా, సంబంధివః = అట్లే (ఇతర) బంధువులు (చేరియున్నారు.)

గురువులు, తండ్రులు, తాతలు, కొడుకులు, మనుమలు, మేనమామలు, మామలు, బావమరుదులు, ఇతర బంధువులు మొదలగువారు అందరు ఈ రణరంగమునకు వచ్చియున్నారు.

నిజంగానే ఇది ఎంత విషాదకరమైన సన్నివేశం! నిన్నటి దాకా ఏ పూజ్యులకైతే (గురువులు, తాత, పినతండ్రులు, పెద తండ్రులు, మేనమామలు, మామలు) భక్తితో పాదాభివందనాలు చేసారో వారికి ఈ నాడు ఎదురు నిలబడి పోరు సల్పడమా? ఏ గురువు దగ్గరైతే శుశ్రూష చేసి ధనుర్విద్య నేర్చుకున్నారో, ఆ గురువు మీదకు విల్లు ఎక్కుపెట్టి శరాలు సంధించడమా? కుమారులు (ఉపపాండవులు, అభిమన్యుడు కూడా), మనుమలు, బావమరుదులు-ఇలా మొత్తం స్వజనులందరూ రణరంగంలో నిలిచి ఒకరితో ఒకరు పోరు సలపడమా? ఎంత బాధాకరమైన పరిస్థితి? పోరు ముగిసాక ఎవరు మిగులుతారో, ఎందరు మరణిస్తారో ఎవరికి తెలుసు? శ్మశానంలో సింహాసనం ఏర్పాటు చేసుకుని రాజ్యమేలాలా? అందుకే అర్జునుడికి వైరాగ్యం కలిగింది. ఐతే ఇది ధర్మబద్ధమేనా, లేక కేవలం అతడి అజ్ఞానమా అన్న విషయం పరమాత్మ నిర్ణయించ బోతున్నాడు. మనం కూడా జాగ్రత్తగా అనుసరిద్దాం.

35.

ఏ తాన్న హంతుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన |
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే || 35 ||

మధుసూదన! = మధువనే రాక్షసుని సంహరించిన ఓ శ్రీకృష్ణా!
ఘ్నతోపి = నన్ను కొట్టుచున్న వారైనను (నన్ను సంహరింప వలెనని వచ్చిన వారైనను)
ఏతాన్ = ఈ దుర్యోధనాదులను
త్రైలోక్యరాజ్యస్య = త్రైలోక్యరాజ్యము యొక్క
హేతోరపి = హేతువు కొరకైనను (మూడు లోకాల మీద ఆధిపత్యం వస్తుందన్నా కూడా)
హంతుం = చంపుటకు
నేచ్ఛామి = కోరను. (ఇంక)
మహీకృతే = భూమి కొరకు
కిం ను = ఏమి చెప్పవలెను?


మధుసూదనా! ఈ దుర్యోధనాదులు నాతో యుద్ధం చెయ్యడానికి వచ్చారు. ఐనప్పటికీ, నాకు త్రిలోకాధిపత్యం వస్తుందన్నప్పటికీ కూడా వీరిని సంహరించాలని నేను కోరుకోను. ఇంక కేవలం భూమికి రాజునవుతానంటే చెప్పేదేముంది? యుద్ధం చెయ్యడానికి అసలు ఒప్పుకోను.

మధుసూదన అన్న పదంలో కైటభ అన్నది నిక్షిప్తమై వుంది. శ్రీకృష్ణుడు మధుకైటభులన్న రాక్షసులను సంహరించిన వాడు. కనుక ఆయనకు మధుసూదనుడన్న పేరు వచ్చింది. ఇక్కడ మధుకైటభులు అంటే రజస్తమస్సులు. వాటిని నశింపజేసెడి వాడవు నువ్వు. నీకు పరమభక్తుడను నేను. అటువంటి నన్ను రజస్తమోరూపము, స్వజనహింసారూపము అయినట్టి ఈ యుద్ధమనే ఘోరకర్మ యందు నియోగించడం నీకు తగునా కృష్ణా? అన్న అర్థం వచ్చేందుకే మధుసూదన! అని వాడడం జరిగింది.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

# సిడ్నీ తెలుగువాహిని సాహితీ సదస్సు - ఒక సమీక్షా వీక్షణం









అంతర్జాలంలో మొట్టమొదటిసారి ఇరవైఐదు మంది వక్తలతో వెల్లివిరిసిన వాహిని రెండవ సాహితీసదస్సు ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. పలువురి ప్రశంసలు అందుకుంది.

మీకు చిత్రమాలికలు,అందుకున్న సమీక్షలు వివరాలు అందిస్తున్నాము.

తెలుగు సాహితీ సదస్సులో విభిన్న అంశాలను స్పృజిస్తూ వక్తలు ప్రసంగించారు.

## తెలుగు వాహిని రెండవ సాహితీసదస్సు కార్యక్రమ వివరాలు

- ప్రార్థనా గీతము – శ్రీమతి విజయ గొల్లపూడి
- వాహిని సమీక్ష
- తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు స్వాగతం
- నా రచనలలో క్వీన్ విక్టోరియా - శ్రీ వంగూరి చిట్టెన్ రాజు హ్యూస్టన్
- తెలుగు సాహిత్యంలో ఆధ్యాత్మిక రచనలు - శ్రీ భువనచంద్ర
- సమాజం పై కార్టూన్ల ప్రభావం - శ్రీ సరసి సరస్వతుల
- తెలుగు భాషా వైభవం - శ్రీ పెయ్యేటి రంగారావు
- సంగీత రచనలు సాహిత్య సౌరభాలు - డా. పద్మ మల్లెల
- శతవసంత అక్షర తపస్వి శ్రీ రెంటాల గోపాలకృష్ణ - డా.రెంటాల జయదేవ
- భావకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారిపై గీతార్చన - శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి
- "ఆధునిక తెలుగు సాహిత్యంలో చైతన్యస్రవంతి - డా.రామకృష్ణారావు ఎల్లాప్రెగడ.
- నండూరి వెంకటసుబ్బారావుగారి తెలుగింటి పల్లెటూరి నాయిక, నాయకుడు - ఎంకి,నాయుడుబావ - శ్రీమతి విజయ గొల్లపూడి
- నా భాష నా ఉనికి- శ్రీ సతీష్ బాబు వరదరాజు
- గురజాడ అప్పారావుగారి రచనలలో పాత్రలు - శ్రీమతి విజయ చావలి
- తెలుగు సాహిత్యంలో తెనాలిరామలింగని చతురత - శ్రీ సాయికిరణ్ లక్కరాజు
- తెలుగుభాషలో ఉత్తరఆంధ్ర మాండలీకాలు - శ్రీ రావు కొంచాడ
- తెలుగు భాషకు సి. పి. బ్రౌన్ అందిచిన సేవలు శ్రీ మల్లిక్ రాచకొండ
- కవిత్వ మంటే….. ఓ సగటు పాఠకుడి మనసులో మాట - డా మూర్తి చెన్నాప్రగడ
- స్వీయ కథాకవిత - శ్రీమతి రాధిక మంగినపూడి
- వాహిని పాఠకుల స్పందన - - డా.ఉషా శ్రీదేవి
- పోతన కవితా సొగసులు - శ్రీమతి లక్ష్మి గొర్తి
- మరుగునపడిపోతున్న తెలుగుపదాలు- శ్రీ పోతుకూచి మూర్తి
- వేమనశతకంలో మానవతావిలువలు- డా. లక్ష్మి అయ్యర్
- జీవనప్రయాణంలో కథల ప్రభావం - శ్రీ అమర్ నాథ్ జాగర్లమూడి
- తెలుగు సాహిత్య పరిరక్షణ కోసం అక్షరోద్యమ ఆవశ్యకత - శ్రీ ఉమా మహేష్ శనగవరపు
- రావిపాటి త్రిపురాంతకుడు పదకొండవ శతాబ్దపు కవి - శ్రీ రామకృష్ణ రావిపాటి
- అల్లసాని వారి జిగిబిగి పద్యాలు - శ్రీ నేతి రామకృష్ణ
- వందన సమర్పణ

# అంతర్జాలంలో మాయాజాలం

శ్రీమతి జానకి వనం, హైదరాబాద్

విజయగారూ! ముందుగా మీకు అభినందనలు...

విశ్వామిత్రుడు సృష్టికి ప్రతి సృష్టి చేసాడని మన పురాణాలు చెపుతున్నాయి... అలా మీరు చేసిన ఈ ప్రక్రియ మనోహరం... మహోన్నతం... జనరంజకం...

'సముద్రంలో ఉప్పు చెట్టు మీద ఉసిరి' అన్నట్లుగా ఎక్కడ అమెరికా, ఎక్కడ భారతదేశం, ఎక్కడ ఆస్ట్రేలియా, ఎక్కడ సింగపూర్ ... అందరినీ ఒకే వేదిక మీద చూపించుతూ వారి విలువైన అనుభవాలను, అనుభూతులను, మన వాహిని పాఠకులకు అందించటం, అందులో నేను పాలు పంచుకోవటం ఒక అపూర్వ అనుభవం...

తెలుగు సిడ్నీ అసోసియేషన్, తెలుగు వాహిని మాస పత్రికల సంయుక్త ఆధ్వర్యంలో ది 20.06.2020 నాడునిర్వహించిన ఆన్లైన్ తెలుగు సాహిత్య సదస్సు విజయవంతంగా జరిగింది... అనేక రంగాలలో నిష్ణాతులైన విద్యావంతులు ఈ సదస్సులో పాల్గొన్నారు...

సిడ్నీ తెలుగు సంఘం అధ్యక్షులు శ్రీ సతీష్ వరదరాజుగారు స్వాగతోపన్యాసం చేస్తూ, అందరినీ సదస్సుకు ఆహ్వానించారు... వాహిని మాస పత్రిక సంపాదకులు శ్రీమతి విజయ గొల్లపూడి గారు తన మృదు మధుర భాషణములతో ఆహుతులందరినీ చిరు నవ్వుతో పలకరిస్తూ, సదస్సుకు ఆహ్వానించారు... ఇది వాహిని నిర్వహిస్తున్న రెండవ సదస్సు అనీ, కోవిడ్ కారణంగా జూమ్ ఆప్ ద్వారా ఇలాంటి సదస్సు ఏర్పాటు చేయటం అందులో నేను కూడా పాల్గొనే అవకాశం దొరకటం, నాకెంతో ఆనందాన్ని కలగజేసింది...

"Neccesity is mother of Innovation"...

మనిషికి అవసరం ఏదైనా నేర్పిస్తుంది అనటానికి ఇది చక్కటి ఉదాహరణ... వంగూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ హాస్య రచయిత శ్రీ వంగూరి చిట్టెన్ రాజుగారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు... తన రచనల్లో ఎప్పుడూ వెన్నంటి ఉంటూ తనను ముందుకు నడిపిన 'క్వీన్ విక్టోరియా' గురించి మాట్లాడారు...

ప్రముఖ సినీ గేయ రచయిత శ్రీ భువనచంద్ర 'తెలుగు సాహిత్యంలో ఆధ్యాత్మిక రచనలు' అనే అంశంపై ప్రసంగించారు... మనిషి జీవితం అశాశ్వతం... మట్టిలాంటి ఈ జీవితానికి శ్వాస లేకపోతే చివరికి కలిసేదీ మట్టిలోనే... తన అనుభవాలు అద్భుతంగా పంచుకున్నారు... 'నేనేంటి' అని ప్రతి ఒక్కరూ వేసుకోవలసిన ప్రశ్న... "He is the Doer" అంటూ చివరికి మనము చేసే ప్రతి పని చేయించేది ఆయనే అంటూ అందంగా చెప్పారు... అందులో నాకు గీత కనిపించింది...

శ్రీమతి పద్మ మల్లెలగారు సంగీత నాదామృతం గురించి ఎన్నో విషయాలు తెలియజేసారు...

'పూర్వకాలంలో రచయిత / రచయిత్రులకు మంచి పేరు ప్రఖ్యాతులుండేవి... ప్రస్తుత కాలంలో అంత పేరు లేకపోవడానికి కారణం చదివేవారు సరిగా లేకపోవడమే' అంటూ ప్రముఖ రచయిత్రి శ్రీమతి డి కామేశ్వరిగారు, తన ఆవేదన ప్రకటించారు... సాహిత్యానికి సరైన గుర్తింపే లేదని అన్నారావిడ... ఇంట్లో పిల్లలతో తెలుగులో మాట్లాడండి అంటూ మంచి సూచన చేసారు...

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ సరసిగారు మాట్లాడుతూ కార్టూన్లు సమాజంపై ఎంతటి ప్రభావాన్ని చూపుతున్నాయో సోదాహరణంగా వివరించారు... నిజమే సరసిగారు మీ కార్టూన్లు నవ్వులు పంచుతున్నాయి...

నాలుగు ద్రవిడ భాషల్లో ఒకటైన తెలుగు భాష వైభవం గురించి శ్రీ పెయ్యేటి రంగారావుగారు వివరంగా విశదీకరించారు... మీ భగవద్గీత, ఫేస్ బుక్ లో, వాహినిలో చదువుతున్న మాకు ఎంతో విజ్ఞానం ప్రసాదిస్తోంది సార్... ప్రతి పదానికి అర్థం చెపుతూ, ఇస్తున్న వివరణ చాలా బాగుంది... మది మదికీ జత... మాయలా...

నిజమే సార్... భాష భాష నడుమున... భావ స్పందన... అద్భుతంగా చెప్పారు...


ఎంకి నాయుడు బావ గురించి పాట రూపంలో విజయ గారు వివరించారు... నండూరి సుబ్బారావుగారి ఎంకి నాయుడు బావ పాత్రలు ఊహల్లో కనిపించి 100 ఏళ్ళు నిండినా మన హృదయాలలో ఇప్పటికి సజీవంగా నిలచివున్నారంటూ చక్కగా విశ్లేషించారు...

మల్లికేశ్వరరావు కొంచాడ గారు 'తెలుగు భాషలో ఉత్తరాంధ్ర మాండలికాలు' అనే అంశంపై మాట్లాడారు...

'శత వసంతాల అక్షర తపస్వి రెంటాల గోపాలకృష్ణ' అనే అంశంపై డా. రెంటాల జయదేవ ప్రసంగించారు...

ఎంతో మంది ప్రముఖులు రాధిక మంగెనపూడి, డా. మూర్తి చెన్నాప్రగడ, డా. లక్ష్మీ అయ్యర్ తదితరులు పాల్గొన్నారు...

చక్కటి కార్యక్రమం నిర్వహించిన ప్రధాన నిర్వాహకురాలు శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ తెలుగు సంఘం అధ్యక్షులు శ్రీ సతీష్ వరదరాజుగారికి అభినందనలు... మనదైన తెలుగుకు వెలుగులు నింపుతున్న మీ కృషికి ధన్యవాదాలు...




❖❖❖❖❖

# వంగూరి విశేషమ్- 2వ సిడ్నీ తెలుగు సాహితీ సదస్సు – అంతర్జాలంలో...

**శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్**





ఈ కరోనా ధర్మమా అని ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి సాహిత్య సమ్మేళనం జరగాలి అన్నా, అది ‘గాలి’ లోనే జరగాలి. అంతర్జాలం అనగానే అదేం విచిత్రమో కానీ, మనం ఇంట్లో లుంగీ కట్టుకుని కూచుని ఎక్కడో భూగోళానికి దక్షిణాదిన పదిహేను వేల కిలో మీటర్ల దూరంలో ...

దూరం ఏమిటి లెండి..దగ్గరే..ఆస్ట్రేలియా ఉన్న సిడ్నీ తెలుగు వారిని కూడా పలకరించ వచ్చును. మొన్న జూన్ 20, 2020 నాడు జరిగినది అదే!

అదే సిడ్నీ తెలుగు సంఘం వారి సాహిత్య విభాగం అయిన ‘వాహిని’ నిర్వహించిన 2వ సిడ్నీ తెలుగు సాహితీ సదస్సు. శ్రీమతి విజయ గొల్లపూడి ప్రధాన నిర్వాహకురాలి గా, సిడ్నీ తెలుగు సంఘం అధ్యక్షులు సతీష్ వరద రాజు గారి ఆధ్వర్యం లో జరిగిన ఈ సదస్సు ఈ సారి అంతర్జాలం లో జరిగి అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. తెలిసో తెలియకో **అమెరికా నుంచి వంగూరి చిట్టెన్ రాజునీ**....అంటే నేనే.., **భారత దేశం నుంచి ప్రముఖ రచయిత భువన చంద్ర, ప్రముఖ కార్టూనిస్ట్ సరసి గారినీ** ప్రకటించినా **సుప్రసిద్ధ రచయిత్రి డి. కామేశ్వరి గారు, పెయ్యేటి రంగారావు గారు, రెంటాల జయదేవ్, సింగపూర్ నుంచి రత్న కుమార్, రాధిక మంగిపూడి, మెల్ బోర్న్ నుంచి రావు కొంచాడ, శ్రీకృష్ణ రావిపాటి** మొదలైన ఆత్మీయుల తో కలిసి సుమారు **30 మంది వక్తలు** వైవిధ్యపరమైన సాహిత్య అంశాల మీద ప్రసంగించారు.

నా కథల్లో నన్ను 'వేధించే' **క్వీన్ విక్టోరియా** గురించి మాట్లాడమని నిర్వాహకులు నన్ను అడిగారు. “నిజం చెప్పమంటారా, అబద్ధం చెప్ప మంటారా” అని అడిగాను కానీ ఏదైనా తేడాగా మాట్లాడితే మైక్ కట్ చేసి నా గొంతు నొక్కేసే మీట వాళ్ళ దగ్గరే ఉంది కాబట్టి ఆ క్వీన్ విక్టోరియా పాత్ర గురించి ఉన్న మాట చెప్పేశాను. దానికి ఆత్మీయులు భువన చంద్ర గారి స్పందన భలే బావుంది. ప్రసంగానికి ముందు అసలు నా కథలూ, వాటిల్లో ఈ క్వీన్ విక్టోరియా గురించి ఎవరైనా చదివారా అని లౌక్యంగా అడిగీ అడగనట్టు అడగ్గానే నలుగురైదుగురు చేతులు ఎత్తారు. ఈ బక్క రచయిత ప్రాణానికి అదే కొండంత బలం, ఆ మాత్రం చాలులే అని ధైర్యం గా మాట్లాడేశాను.

ఇక నాకు వచ్చిన ఒకే ఒక ఇబ్బంది అల్లా ఈ సదస్సు మా అమెరికా సమయం లో అర్ధ రాత్రి నుంచి తెల్లారగట్ల ఐదు గంటల దాకా జరిగింది. అంచేత నేను ఇండియాలో కరోనా ముందు కాలం లో జరిగే సాహితీ వక్తల పద్ధతి అనుసరించి నా ప్రసంగానికి పదిహేను నిముషాల ముందు సభకి వచ్చి..అంటే లాగ్ ఇన్ అయి, నా ప్రసంగం అవగానే కాస్సేపు ఉండి మెల్లగా నిద్ర లోకి జారుకున్నాను. ..అంటే లాగ్ ఔట్ అయిపోయాను. కాస్సేపు అంటే రాత్రి రెండు గంటల దాకా మెళకువ గా ఉండ గలిగాను లెండి. ఇండియా లో లాగానే బహుశా నా నిష్క్రమణ ఎవరూ గుర్తించి ఉండరు. చెప్పొద్దూ, పాపం ఈ ఐటీ రంగం లో ఉన్న మన వాళ్ళు అలా రాత్రుళ్ళు ఎలా పనిచేయగలుగుతారో నా బోటి నిద్రపోతుకి తెలియదు. వాళ్లకి జేజేలు.

ఈ సిడ్నీ సదస్సు వివరాలూ, సాక్షి లో వచ్చిన సమీక్ష ఇందుతో జతపరుస్తున్నాను.

ఆసక్తీ, ఓపికా, సమయం ఉన్న వారు నా ప్రసంగం తో పాటు భువన చంద్ర గారిదీ, ఇతర వక్తల ప్రసంగాలూ ఈ క్రింది లంకె లో వినవచ్చును. లేని వాళ్ళు విన లేక పోవచ్చును, పాపం.

https://www.facebook.com/111747933910149/videos/1930486010421061?comment_id=1931393023663693&notif_id=1592706447840304&notif_t=video_comment&ref=notif

భవదీయుడు,

వంగూరి చిట్టెన్ రాజు














## ఆన్‌లైన్ తెలుగు సాహిత్య సదస్సు విజయవంతం

సాక్షి, సిటీబ్యూరో: సిడ్నీ తెలుగు అసోసియేషన్, తెలుగు వాహిని మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆన్‌లైన్ తెలుగు సాహిత్య సదస్సు విజయవంతంగా జరిగింది. వివిధ దేశాల నుంచి పలువురు రచయితలు, కవులు, వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఆన్‌లైన్ వేదికగా సుమారు 4 గంటలకు పైగా కొనసాగిన ఈ సదస్సుకు తెలుగు వాహిని మాసపత్రిక ఎడిటర్ విజయ గొల్లపూడి అధ్యక్షత వహించారు. సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌రాజు స్వాగతోపన్యాసం చేశారు. ఇది తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో సదస్సు అని, కోవిడ్ కారణంగా ఆన్‌లైన్ వేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వంగూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ హాస్య రచయిత వంగూరి చిట్టెన్ రాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన కథలలో తరచుగా తారసపడే క్వీన్ విక్టోరియా పాత్ర గురించి వివరిస్తూ '' నా రచనలలో క్వీన్ విక్టోరియా'' అనే అంశంపైన ఆయన మాట్లాడారు. ప్రముఖ సినీగేయ రచయిత భువన చంద్ర, 'తెలుగు సాహిత్యంలో ఆధ్మాత్మిక రచనలు' అనే అంశంపై ప్రసంగించారు.అనంతరం సమాజంపై కార్టూన్‌ల ప్రభావం అనే అంశంపైన ప్రముఖ కార్టూనిస్టు సరసి మాట్లాడారు.' తెలుగు భాషలో ఉత్తరాంధ్ర మాండలికాలు' అనే అంశంపైన ప్రముఖ రచయిత మల్లికేశ్వరరావు కొంచాడ ప్రసంగించారు. 'తెలుగు భాషా వైభవం' అన్న అంశంపైన పెయ్యేటి రంగారావు, 'శతవసంత అక్షర తపస్వి రెంటాల గోపాల కృష్ణ' అనే అంశంపై డాక్టర్ రెంటాల జయదేవ మాట్లాడారు. 'ఆధునిక తెలుగు సాహిత్యంలో చైతన్య స్రవంతి' అనే అంశంపై మాట్లాడారు. నండూరి ఎంకి, నాయుడు బావ పాత్రల పైన విజయ గొల్లపూడి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కథా రచయిత్రి డి.కామేశ్వరి, రాధిక మంగినపూడి, డాక్టర్ మూర్తి చెన్నా ప్రగడ, డాక్టర్ లక్ష్మి అయ్యర్, డాక్టర్ పద్మ మల్లెల తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 21 June 2020
https://epaper.sakshi.com/c/52895951



Vijaya garu,

Namaste.

I and Vanaja watched the zoom program from 3 pm till 8 pm yesterday. Thank you for presenting a quality program.
The variety of topics spoken certainly held the interest of the audience. Some of the presentations from overseas participants were excellent and we would not have heard them but for your program.
Review of Telugu novelists from 1975-2000, **Cartoonist Sarasi** garu and **Lyricist Bhuvana Chandra garu** are some of the many segments which we liked. Your presentation was professional and you managed interruptions and speeches beyond time limit very well. Going beyond 6 pm was not an issue for all because of the rich content of the program.  Thank you for contacting and coordinating with high profile and quality participants
You have visualised and delivered a great program. Congratulations and thanks.

Regards,
Srinath & Vanaja Khandavalli

సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు వాహిని రెండవ సాహితీ సదస్సు అంతర్జాల జూమ్ లో విజయవంతంగా జరిగింది. జూన్ 20 వ తారీకు మధ్యాహ్నం 2గం 45 నిమిషాలకు ప్రారంభమైన సదస్సు రాత్రి దాదాపు 8గం. 30 నిమిషాలవరకు కొనసాగింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలుగుభాషా ప్రవాహంలో తెలుగువారంతా సేద తీరారు. వక్తల ఛలోక్తులతో ఆద్యంతం సమయం తెలియకుండా మధ్యలో ఒక పది నిమిషాల విరామంతో పరిపూర్ణమైన సాహిత్యపు విందు లభించిందని హాజరైన వారు ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సాహితీ సదస్సుకై ముున్ముందు పూర్తిగా ఒక రోజు కేటాయించినా చాలా బాగుంటుందని అభిప్రాయాలు సూచించారు. జ్యోతి ప్రజ్వలనం, గణేశ ప్రార్థన, సరస్వతి వందనంతో మొదలైన సదస్సు శ్రీ నేతి రామకృష్ణ గారి శ్రీనాథ, అల్లసాని వారి పదాల జిగిబిగితో ముగిసింది. ఈ సాహితీసదస్సులో పాల్గొన్న వక్తలందరకు హృదయపూర్వక వందనాలు. సదస్సుకు హాజరై వారి అభిప్రాయాలను, శ్రీనాధ్ మరియు ఖండవల్లి వనజ గారు, పరమాత్ముని కిరణ్ గారు ఇంకా ఎంతో మంది పరోక్షంగా వారి ప్రోత్సాహాన్ని అందచేసారు. కొంచాడ మల్లికేశ్వర రావు గారు మరియు శ్రీకృష్ణ రావిపాటి గారు సాంకేతికంగా సూచనలు, సలహాలు అందచేసిన వారికి కృతజ్ఞతలు. సాక్షి దినపత్రికలో వాహిని సాహితీ సదస్సు వార్తను ప్రచురించిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీ ఆంజనేయులు గారికి  ప్రత్యేక కృతజ్ఞతలు. తెలుగు వాహిని సాహితీ సదస్సు వీక్షించాటానికి అనువుగా ఫేస్ బుక్ లంకె ఇక్కడ ఇస్తున్నాము. తెలుగు వాహిని పేజీ ని లైక్ చేయండి. చూసి ఆనందించండి.

**https://www.facebook.com/111747933910149/videos/1930486010421061?comment_id=1931393023663693&notif_id=1592706447840304&notif_t=video_comment&ref=notif**

❖❖❖❖❖



TELUGU ASSOCIATION INC.,SYDNEY Estd.,1992
WWW. SYDNEYTELUGU.ORG
/SYDNEYTELUGU
"Stay healthy, Stay safe
Campaign."
COVID19
Support for
International Students
& Needy
Telugu Association Sydney
Wear a mask if you have a cough or runny nose
See a doctor if you feel unwell
Wash hands frequently with soap
Cover your mouth with a tissue paper when coughing or sneezing
FOR HEALTH SUPPORT ASSISTANCE
CONTACT
MOHAN KUMAR PARASU
0419 219 526
VISA AND IMMIGRATION SERVICES
CONTACT
MADHU BYREDDY
0425 209 397
MAINTAIN SOCIAL DISTANCING
1.5 METRE
LET'S ALL DO OUR PART
ACCOUNTING AND TAXATION SERVICES
CONTACT
HARI KOLLURI
0425 291 032
FOOD AND GROCERY ASSISTANCE
CONTACT
MURTHY VOLETI
0402 137 475
THANKS TO OUR SUPPORTING ORGANISATIONS
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
CENTRAL EQUITY
AWARD WINNING MELBOURNE DEVELOPER
OVER 70 PROJECTS DELIVERED AS PROMISED
Apex Dental Centre
Gentle, Caring, Quality Dentistry
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirch Masala
INDIAN CUISINE
Dosa Hut
Indian Multi Cuisine
ARA VAULTS
Family Care GP
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
SoftLabs
Demands Delivered
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
Swagath
Biryani House
Sweet UTSAV
RAY
Finance Group
DESIGNED BY DSLRCREW- 0403226300
AVAIL THIS FREE SUPPORT DURING THE PANDAMIC PERIOD
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: ec@sydneytelugu.org
For Further Details Contact: Vani Motamarri 0418184111 || Raj Gunnam 0431712501
STAY HEALTHY STAY SAFE

# తెలుగు సాహిత్యవైభవం

శ్రీ పెయ్యేటి రంగారావు,హైద్రాబాద్



తెలుగదేల యన్న దేశంబు తెలుగు, ఏను తెలుగు వల్లభుండ, తెలుగొకండ, యెల్ల నృపులు గొలువ, ఎరుగవే బాసాడి, దేశభాషలందు తెలుగు లెస్స అని తుళుభాషను మాతృభాషగా కలిగిన శ్రీకృష్ణదేవరాయలు సెలవిచ్చారు. సంస్కృతం, తమిళం, కన్నడభాషలతో బాటు తెలుగుకు కూడా భారతప్రభుత్వం ప్రాచీనహోదాను కల్పించింది. ఇది నాలుగు ద్రవిడభాషలలో ఒకటి. 16వ శతాబ్దంలో వెనిస్ నగరం నుంచి మనదేశానికి వచ్చి విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన నికోలో డి కోంటీ అన్న వ్యక్తి తెలుగు భాషలోని మాధుర్యానికి అబ్బురపడి 'తెలుగు ఈజ్ ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని ప్రశంసించాడు. అతడు అలా అనడానికి మరొక కారణం కూడా వుంది. అన్ని భాషలలోను పదాలు హలంతాలు. అంటే హల్లులతో అంతమవుతాయి. కాని ఇటాలియన్ లోను, తెలుగులోను పదాలు అచ్చులతో అంతమవుతాయి. లూనా - చంద్రుడు, ఫామే - ఆకలి, తాగొలా = మేజాబల్ల, కొమెస్తా = ఎలా ఉన్నారు?, ప్యోజ్యో - వాన ఇలాగు. అందువలన కూడా ఆయన తెలుగును ఇటాలియన్ తో పోల్చాడు. భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడేది తెలుగుభాషే. మన పూర్వీకులు అక్షరాభ్యాసం కాగానే బాలలకి విద్యతో పాటు మనోవికాసం కలిగించడానికి, మన సంప్రదాయాలను, మంచి అలవాట్లను నేర్పడానికి, అ, ఆ ల దగ్గరే మంచివిషయాలు బోధించేవారు. అమ్మ, ఆవు....ఇలాగు. అలాగే ఎల్లప్పుడు సత్యమునే పలుకవలెను. చెరపకురా చెడేవు, నిదానము ప్రధానము, పరులసొమ్ము విషముతో సమానము అంటూ సుద్దులు నేర్పేవారు.

ఇక సాహిత్యం విషయానికి వస్తే ప్రాచీనసాహిత్యం కానివ్వండి, ఆధునిక సాహిత్యం కానివ్వండి రకరకాల పుంతలు తొక్కింది. పద్యాలు, పద్యనాటకాలు, అవధానాలు, యక్షగానాలు, హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు ఇంకా ఎన్నో విధాలుగా తెలుగు సొగసులద్దుకున్నది. మహాభారతాన్ని తెనిగించిన కవిత్రయం శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలు , రామాయణాన్ని తెనిగించిన, విశ్వనాథ సత్యనారాయణ గారు, శ్రీనాథుడు , బమ్మెర పోతన్న గారు , సరళమైన పదాలలో గంభీరమైన భావాలను పొదిగిన జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు , అడవి బాపిరాజుగారు, మునిమాణిక్యంగారు, నండూరివారు, ఆదివిష్ణుగారు, రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు, చిలకమర్తివారు ఇలా ఎందరు సరస్వత్యంశ సంభూతులు! ఎందరు శేముషీదురంధరులు!

మొక్కను అందంగా ఒక పువ్వు కనిపిస్తే చటుక్కును త్రుంచేస్తారు. కాని ఆ పూలకి కూడ హృదయం వుంటుందన్నది ఎంత చక్కటి ఊహ! జంధ్యాల వారి పుష్పవిలాపం చదివిన తరువాత ఎవరన్నా మొక్కనుంచి పువ్వును త్రుంచే సాహసం చెయ్యగలరా?

వేదవ్యాసుల వారు ఎన్ని రచనలు చేసినా, వారికి తృప్తి కలుగలేదు. అప్పుడు నారదుల వారు వారికి భాగవతాన్ని రచించమని సలహా ఇచ్చారు. కాని మన తెలుగు భక్తశిఖామణి, కవివర్యుడు ఐన బమ్మెర పోతన్న గారి విషయం తీసుకోండి. వారికి సాక్షాత్తు శ్రీరామచంద్రుడే కనుపించి భాగవతాన్ని తెనిగించమని ఆదేశించారు. 'పలికెడిది భాగవతమట, పలికించెడివాడు రామభద్రుండట, నే పలికిన భవభయహరమగునట, పలికెద వేరొండు గాథ పలుకగనేలా? అని పోతన్న గారు భాగవతాన్ని రచించి మోక్షాన్ని పొందారు. భక్తిపరంగా గాని, రక్తి పరంగా గాని, సామాజిక శ్రేయస్సు పరంగా గాని మన ఆధునిక కవులు కూడా ఏమీ తక్కువ వారు కాదు. 'చుక్కలు తిరిగే హిమాద్రిపై ఆవాసము చేసే గౌరీశా! విన్నావయ్యా నా మనవొక్కటీ, విన్నవించనా గౌరీశా. త్వచ్ఛిరగంగా సీకరసేచిత పుణ్యభూమిలో పుట్టాను, త్వత్పాదారుణ కమలమరందము తనివి తీరగా త్రాగాను, అన్న చింతా దీక్షితులు గారి కవిత వింటే భక్తి పొంగిపొరలదూ? మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది, ఎదిగిన కొద్దీ ఒదగమని అర్థమందులో వుంది అన్న చంద్రబోస్ గారి సినిమా గీతాన్ని వింటే అన్నీ వున్న అరిటాకులా అణిగి మణిగి వుండాలని

అనిపించదూ? భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ ఉపదేశించినట్లు అహంకారాన్ని విడిచిపెట్టాలని అనిపించదూ? ఇప్పుడు నా కవితలను కూడా మచ్చుకి వినిపిస్తాను. మమకారాలు, విషయవాంచలు వుండరాదని శ్రీకృష్ణుడు చెప్పినది ఈ పాటలో వుంది. నిశిరా, నిశిరా, అమవస నిశిరా, నిశిలా క్రమ్మిన మమతల మసిరా, ఎందుకురా ఈ ఆత్మవంచన, విడకుమురా వివేచన, అనురాగమా అది హృదయం చేసిన మోసమా, మమకారమా, చెలి రూపం పైన మోహమా? మరణము వెనుక మమతలు మాయగా ఎదకు ఎదకు జత అది మాయరా. ఈ పాటలో ఎంత వేదాంతమున్నది! ఖండఖండాంతరాలలో ఖ్యాతిగొన్న భరతఖండమిది, జగజగాల చరితపుటలలో పసిడివన్నె నొంది యున్నది, ఈ ధరణి పుణ్యకారిణి, గీతార్థసారబోధిని, ఇచ్చోట జన్మనొందుట, ఇది యెంతో పుణ్యఫలమట, ఇట త్రివేణి సంగమం, ఘోరాఘభగ్నకారకం, (అఘము అంటే పాపము. ఘోరమైన పాపాలను కూడా పటాపంచలు చేస్తుంది త్రివేణిసంగమం), బహుజాతుల సంగమం, విశాలభావ ప్రేరకం, మతము మతము

మధ్యన మమతలతో వంతెన, భాష భాష నడుమన భావాలతో స్పందన, ఈ ధరణి తత్వరూపిణి, ఏకత్వసాధ్యకారిణి ఇచ్చోట జన్మనొందుట, ఇది యెంతో పుణ్యఫలమట! ఇది వింటే మీలో దేశభక్తి పొంగిపొరలదూ?

విదేశాలలో ఉన్న మన తెలుగుతేజాలు మాతృభాష మీద మక్కువతో ఇటువంటి సాహితీ సదస్సులు నిర్వహించడం, పాఠశాలలు నిర్వహించడం, రేడియో కార్యక్రమాలు నిర్వహించడం, పత్రికలు నిర్వహించడం చాలా ముదావహమైన విషయం. ఈ సందర్భంగా విజయగారిని శ్లాఘించితీరాలి. ఉద్యోగబాధ్యతలు, కుటుంబబాధ్యతలు నిర్వహిస్తూనే, రేడియో కార్యక్రమాలలో పాల్గొంటూనే వాహిని వంటి అత్యుత్తమ విలువలు కలిగిన మాసపత్రికను ప్రతినెలా తన సంపాదకత్వంలో వెలువరించడం చాలా అసాధారణమైన విషయం. తెలుగుభాష ఏమయిపోతుందో అని ఎవరూ ఆందోళన చెందవలసిన పనిలేదు. తెలుగు భాష ఇంకా ఇంకా అభివృద్ధి చెందుతుంది. దానికి మనందరం శ్రమిద్దాం. నాకీ అవకాశమిచ్చిన వాహిని సంపాదకులు శ్రీమతి విజయ గొల్లపూడి గారికి, తెలుగు అసోసియేషన్, సిడ్నీ వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అందరికీ నమస్కారం. సెలవు.



# లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయామ్ శ్రీరంగధమేశ్వరీం

శ్రీమతి లలిత రాంభట్ల, హైద్రాబాద్



లక్ష్మి దేవి క్షీరసముద్రము నుంచి జన్మించింది అందుకే "లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయామ్ శ్రీరంగధమేశ్వరీం" అంటూలక్ష్మిస్తోత్రాన్ని పఠిస్తాం. దేవతలంతా రాక్షసులకంటే బలవంతులయ్యేందుకు అమృతాన్ని పొందాలనుకుంటారు, రకరకాల పసర్లుండే ఆకులను ఓషధాలను అధిక మొత్తంలో తెచ్చి పాలసముద్రంలో వేసి, మందరపర్వతాన్ని,సర్పారాజయిన వాసుకిని త్రాడుగా చేసుకుని పాలసముద్రాన్ని చిలకాలని అప్పుడా సముద్రంనుండి అమృతం పుడుతుందని విష్ణువు దేవతలకు చెప్తాడు.

మందరపర్వతాన్ని దేవతలు, రాక్షసులు కలసి వాసుకిని తీసుకొనివచ్చి క్షీరసాగరాన్ని చిలకనారంభిస్తారు, కొన్నాళ్ళకి అందులోనుండి కామధేనువు జన్మిస్తుంది. వశిష్ఠమహర్షి దీనిని స్వంతం చేసుకుంటాడు. ఆ తర్వాత జన్మించిన ఆశ్వాన్ని బలిచక్రవర్తి, భద్రగజాన్ని, కల్పవృక్షాన్ని, అప్సరసలను ఇంద్రుడు స్వీకరిస్తారు. ఆదిలక్ష్మిఆవిర్భవిస్తుంది, ఈమెను విష్ణువుకు సమర్పిస్తారు. ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి అన్నీ ఆమె దీపావళినాడు ఈ అష్టలక్ష్ములను పూజించి ఆశీస్సులునందుకోవడం సంప్రదాయం.

<u>శ్రీలక్ష్మి మన అంతర్భాగలలో కొలువై వుంటుంది</u>

ఒక్కొక్కరి శరీరంలో ఒక్కొకస్థానంలో కొలువై వుంటుంది. లక్ష్మి ఎటువంటి స్థానంలో వుంటే ఏ పుణ్యం ఫలం లభిస్తుందో మార్కండేయ పురాణంలో వివరంగా చెప్పబడింది.

- లక్ష్మి నరుల పాదాలలో వుంటే గృహాన్నిస్తుంది.
- తొడలపై వుంటే వస్త్రాలు, రత్నాలను నానా విధములయిన ద్రవ్యాలను ఇస్తుంది.
- హృదయంపై వుంటే కోరికలు తీరుస్తుంది.

- కంఠంపై వుంటే కంఠాభరణాలను ఇస్తుంది.
- ప్రవాసంలో వున్న వారికి ఇష్ట బంధువులతో, భార్యతో కలయికనిస్తుంది.
- నోటిలోవుంటే మధురహారాలను, చక్కని మాటలనూ, లావణ్యన్నీ, అమోఘమైన ఆజ్ఞ చెల్లుబాటును కవిత్వాన్ని ఇస్తుంది.
- లక్ష్మి తలపై వుంటే అతడిని విడిచిపెట్టి మరొకరికిని ఆశ్రయిస్తుందంటారు.

ధనం సంపాదించవలసిందే కానీ మిగిలినవాటికంటే జీవితంలో ధనానికే అత్యంత ప్రాధాన్యతనిస్తే ఆ ధనం కూడా నిలువదు కనుక మోతాదుమించిన ధనాశ వుండకూడదన్న హెచ్చరికగా దానిని భావించాలి.

రక్తులకు, విరక్తులకు కూడా కటాక్షం అవసరమే. అయితే లక్ష్మి కావాలంటే ఉపాసించవలసింది లక్ష్మిని మాత్రమే కాదు, ధర్మాన్ని కూడా ఆచరించాలి.

<u>లక్ష్మీకటాక్షచూపులు</u>

శ్రీమహాలక్ష్మి చూపులు ఎలాంటివంటే, దుర్మార్గుల విషయంలో అవి పరమ క్రూరంగా ఉంటాయట. అవే చూపులు తన భక్తులైన దీనులపై దయను కురిపిస్తాయట, దారిద్ర్యమనే ఆరణ్యాన్ని ఇట్టే దహించి వేసి ఎంతో ఉదారంగా సంపదను అనుగ్రహిస్తాయట. ఓ తల్లి అలాంటి నీ చల్లని చూపుతో నా దురదృష్టాన్ని పోగొట్టు అని ప్రార్థిస్తాడు జగన్నాథ పండితరాయలు తన “లక్ష్మి” కరుణాలహరిలో.

అవినీతి మార్గాలలోనూ ఐశ్వర్యాన్ని సంపాదిస్తే చాలు అనుకుంటారు చాలా మంది, అలాంటివారిని లక్ష్మి వరించినట్లు కనిపించినా అది చంచలం. దయ, సేవాభావం,శ్రమ, వినయం, వివేకం ఉన్నచోటే లక్ష్మి స్థిరంగా ఉంటుంది. లక్ష్మి కటాక్ష సిద్ధిలోని అసలు రహస్యం ఇదే.

లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి అనే అష్టరుపాలలో ఉంటుందని మనకు తెలుసు వీటిలో “విద్యాలక్ష్మి” అంటే జ్ఞానం, వివేకం వంటి సద్గుణ సంపద అని కూడా అర్థం చేసుకోవాలి.

అటువంటి లక్ష్మి తత్వాన్ని పౌరాణిక గాధలతో వివరిస్తుంది.

“యాదేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా |

నమస్తస్యై నమస్తస్యై నమో నమః ||”

ఈ ధనలక్ష్మి పూజ సందర్భంగా లక్ష్మీనారాయణుల పురాణకథలు, హరికథలు వింటారు. మన భారతీయ సంస్కృతిలో స్త్రీలకు పూజ్యస్థానమిచ్చారు. మన ఋషులు పరంపరగా శరీర శక్తిగా, దుర్గామాతగా, ధనాన్ని ధనలక్ష్మిగా, ధాన్యాన్ని ధాన్యలక్ష్మిగా, చదువుల తల్లి సరస్వతి, ప్రకృతిని, భూమాతగా పాలునిచ్చే గోవును గోమాతగా, అన్నం పెట్టె తల్లిని అన్నపూర్ణగా ఇలా చెప్పుకుపోతే ప్రపంచమంతా శక్తిమయమే.

గంగామాత, గోదావరి తల్లి అంటూ నదులను తల్లులుగా భావించే మన భారతీయ సాంప్రదాయంలో అంతా మాతృమండలమే.

బ్రహ్మావైవర్తపురణ ప్రకారం సృష్టి ఆదిలో రాసలోకంలో కృష్ణుని వామ (ఎడుమ) బాగంనుంచి ఒక సుందరాంగి ఏర్పడిందని ఆమె మరల రెండు మూర్తులయ్యిందని ఒకరు రాధా కాగా, రెండు లక్ష్మి అనీ, ఆ పురుషరూపం కూడా రెండు మూర్తులై అందులో ఒకటి నాలుగుదేవతలుగల నారాయణుడై స్వర్గానికి వెళ్ళగా, లక్ష్మి కూడా అతని వెంటవెళ్లిందని చెప్పబడింది.

దేవిభాగవతాన్ని అనుసరించి చక్రస్వరూప అయిన లక్ష్మి దూర్వాస శాపంచే సముద్రంలో పడిందట. సముద్రం మధించగా అందులోంచి పుట్టింది. విష్ణువు ఆమెను వివాహమాడాడు, విష్ణుమూర్తి ఏ అవతారం దాల్చినా అతని వెంట ఆమె కూడా అవతారాలు దాల్చింది. రామావతారంలో సీత, కృష్ణవతారంలో రుక్మిణీ లక్ష్మీదేవి. ఒక సారి విష్ణుమూర్తి లక్ష్మిని చూసి నవ్వాడు తనకు సవితి ఉన్నది కనుక తనను వంచించడానికి నవ్వుతున్నాడని ఆమెకు కోపం విష్ణుమూర్తి శిరస్సు ఊడిపోవాలని శపించిందట. అలా జరిగినందు వల్లనే గుర్రపు తలను అతికించడం జరిగింది – హయగ్రీవుడయాడు.

ఇంకొక కథనం ప్రకారం రేవతుడు అనేవాడు గుర్రం ఎక్కిపోతుంటే విష్ణువు లక్ష్మితో ఆ గుర్రం ఎంత అందంగా ఉందో చూశావా అన్నాడు, లక్ష్మీదేవి తదేకంగా ఆ గుర్రాన్ని చూస్తువుండంగా ఆ గుర్రంపై మనసైంద కాబోలు ఆడ గుర్రమై పుట్టేదవు అని శపించాడట, లక్ష్మిదేవి విచారంగా వుండగా నావంటి కొడుకు నీకు పుట్టాక శాపవిమోచనం అవుతుందని విష్ణుమూర్తి అన్నారు. విష్ణుమూర్తి గుర్రమై వచ్చి లక్ష్మిని తీసుకువెళ్లాడు. హైహాయుడు కుమారునిగా జన్మించాడు శాపవిమోచనం అయ్యింది. అత్యధికంగా మన భారతదేశంలో పూజాలందుకునే లక్ష్మీదేవి అమ్మవారు . ఈవిడ సర్వమానవులకు తల్లి త్రిమూర్తులలో ధర్మపరిక్షకుడయిన శ్రీమహావిష్ణువు ఇల్లాలు సర్వప్రాణుల పరిపుష్టిని ఇచ్చే విశ్వజనని. శక్తి, సౌందర్యం, ఉన్నతస్తితి, రాజకీయం, అదృష్టం ఎన్నో ఉన్నత లక్షణాలు కలిగిన లక్ష్మిదేవి భక్తసులభూరాలు.

లక్ష్మిదేవికి కొన్ని నామాలు – అంబూజాసిన, ఇందిర, చపల పద్మాలయ, పద్మిని, పద్మ, మంగళదేవత, రమ, లక్కిమి, లచ్చి, లోకమాత, విష్ణువల్లభ, సీత, సింధుజ, హరిప్రియ, హిరణ్మయి, మాధవి, శ్రీదేవి, సనాతని అని

"నమస్తే సర్వలోకానామ్ జననీమబ్జసంభూతం

శ్రియమున్నిద పద్మాక్షీం విష్ణువక్షఃస్థలస్థితామ్"

అంటూ అక్కడున్న వారందరూ లక్ష్మీదేవిని స్తుతించారు. ఇది విష్ణుపురాణంలోనిది.

లక్ష్మిదేవి ప్రత్యక్షమై వరంకోరుకోమంటే ఈ స్తోత్రం పఠించినవారిని విడువద్దని ఇంద్రుడు కోరాడు. అందుకామె అంగీకరించింది. ఈ స్తోత్రం చదివినవారు శ్రీమంతులవుతారు.

లక్ష్మిదేవి తన భర్త విష్ణుమూర్తి వక్షస్థలంపై ఉంటూ అలాగే విష్ణుమూర్తి నాభియందు కాలువగా అవతరిస్తుంది విశ్వసృష్టికర్త బ్రహ్మకు సైతం జన్మస్థలం ఆవాసం, కలువ ఆసనంగా గల లక్ష్మీదేవి ముఖానికి కలువ ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది.

ఈ విధంగా లక్ష్మిదేవిని అదృష్టానికి సూచికంగా చెప్తారు. లక్ష్మీకటాక్షం లభిస్తుందనే ఆశతో పిల్లలకు లక్ష్మి అని పేరు పెడుతుంటారు. శంకరాచార్యులవారు అంటే లక్ష్మి దేవికి ఎంతో వాత్సల్యం, అందుకే ఆయన ప్రార్థన విని ఆమె పేదగృహిణి ఇంట్లో బంగారపు ఉసిరికాయల వాన కురుపించింది. అయితే తనను ఏ కొంచం అలక్ష్యం చేసినా క్షమించదు, వారిని విడిచి వెళ్లిపోతుంది. చంచల స్వరూపిణిగా పేర్కొంటారు. సంపదకు, సర్వభోగాలకు ప్రతినిధి రూపమైన భాగ్యలక్ష్మి తన నివాసాన్ని తరచూ మారుస్తుంటుంది.

❖❖❖❖❖




# బీరపొట్టు కూర

బీరకాయ పొట్టు ద్వారా శరీరానికి కావలసిన పౌష్టిక ఆహారం పీచు పదార్థం రూపంలో అందుతుంది. బీరకాయ పొట్టు తో పచ్చడి చేసుకుంటారు చాలామటుకు. ఐతే కూర ఎలా చేసుకోవాలో ఇక్కడ రెసిపీ ఇస్తున్నాం. ప్రయత్నించి చూడండి.

లేత బీరచెక్కులు మిక్సీ చెయ్యాలి.  మూకుడులో నూనె వేసి, శనగపప్పు, మినప్పప్పు, ఎండుమిర్చి ముక్కలు, ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేగాక, ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి, చెక్కు తీసిన కొంచెం బీరకాయ ముక్కలు, కొంచెం మొలకెత్తిన పెసలు వేసి, బీరపొట్టు వేసి, ఉప్పు వేసి కలిపి మూత పెట్టాలి.  చివరగా కొంచెం కొబ్బరిపొడి జల్లాలి.  ఇలా చేసి చూడండి.  అన్నంలోకి, చపాతీలలోకి కూడా బాగుంటుంది.




❖❖❖❖❖



## సిడ్నీ తెలుగు అసోసియేషన్ వనితా మండలి – Online Exercise session event

**ఒక సమీక్ష - శ్రీమతి విజయ గొల్లపూడి**





సిడ్నీ తెలుగు అసోసియేషన్ ద్వారా శ్రీమతి శోభ వెన్నెలకంటి వనితామండలి కో-ఆర్డినేటర్ నిర్వహించిన వినూత్న అంతర్జాల వ్యాయామ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో కేవలం మహిళలే కాకుండా, తెలుగు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. కోర్ట్నీ మాహెర్ శరీరంలో అన్ని అవయవాలకు,కండరాలకు ధృడత్వం చేకూరడానికి ఉపయోగకరమైన కదలికలు సూచించారు. దాదాపు ఒక గంటకు పైగా జరిగిన ఈ కార్యక్రంద్వారా కరోనా కారణంగా ఇంటిపట్టున ఉండి ఉద్యోగం నిర్వహిస్తున్నవారికి, గృహిణులకు అందరికీ అత్యంత ఉపయుక్తంగా ఉందని చెప్పవచ్చు.



❖❖❖❖❖

WESTMEAD DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

# దశావతారములు – పద్యములు

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**



**శ్రీ**కరముగ పట్టె సిరుల తల్లి ని హరి
లోక పాలనసేయు లోక నాథ
సురముని సేవిత స్తుతినిధి దాయకా
గజరాజ రక్షక గరుడ గమన
ధర్మము వర్ధిల దాల్చెనాకృతులను
అవతరించె యుగము హరియె నతడు
శరణన్న చాలుగా శయనించు యా హరి ,
అభయమివ్వ దయను ఆర్త పాల

**శి**ష్ట రక్షణ సాథుల శ్రితము కోరి
ధర్మ స్ధాపనకు దశావతార ధారి
దుష్ట శిక్షణ చేసిన దురిత వారి
భక్తి కూడిన వచ్చు ను భాగ్య మదియె

**స**త్య యుగమున తొలుదొల్త సంభవించె
చేప రూపులో నవతరించి దరి చేర్చె
ప్రళయ ముప్పు లో కాపాడె పడవ నడిపి

వేదముల చౌర్యమును కాంచి వెదకి తెచ్చె

**మం**థర గిరి మోసె మధనపు వేళను

కూర్మమై, సురలంత కోర సుధను

అమరత్వ సిద్ధి కి య సురుల విభజించె

మోహిని రూపున మోసము గని

సాగర మధనాన సంభవించ గరళం

నిలిపెను కంఠాన నీల కంఠ

మహలక్ష్మి జనియించె, మనువాడె హరి నంత

అమరత్వ మందిరి యమరులంత

**మ**నసు మధన సేయ మనశాంతి కలుగునే

ధ్యాన బుద్ధి చేర్చు దరికి నిజము

కలుగు మోక్ష సుధలు కల్లోల మణచిన

కూర్మ హరిని చూడ కొంత తెలియు.

**హ**రి దాల్చెనుగ వరాహ యవతారమునంత

మహిని చాప గ చుట్టి మడుగు దాగి

దితికి  జన్మించిన దేవతల్  బాధించు

ఆ హిరణ్యాక్షుని యడ్డగించె

సూకర రూపాన సూర్యుని వెలుగుతో

రంకెలు వేయుచు రణము నిలిచె

గర్వాన తిరుగాడె గదతోడ నెదిరించి

పోరాట మాపక పోరు సల్పె

**కొ**మ్ము గుచ్చె, తోక కొట్టెను, వాడైన

దం ష్ట్రము లను  నిలిపె ధరణి ,పోరు

పాటవమ్ము వాని పడగొట్టి మర్ధించె

వేద భూమి తిరిగి  వెలి కి తెచ్చె

**దు**రహంకారి హిరణ్యకశ్యపుడు చే దుర్మార్గముల్ బాపగా
వురికెన్ విష్ణువు నారసిం హుడుగ వో వుగ్రాకృతిన్ దాల్చగన్
పెరపున్ కాంచిరి చీల్చి చెండునతనిన్ విభ్రాంతుల్తై దేవతల్
కురిసెన్ పువ్వులు వాన గా నచట నా క్రోధమ్ము శాంతింపగన్

**బ**లి చక్రవర్తి గా బలవంతుడైనట్టి
యింద్రాద్రి  దేవతల్ యింట గెలిచి
విశ్వమ్ము గెలుచుట  విజయమ్మని తలిచి
విశ్వజిత్ యా గము  విధుల బట్టి
బంగారు రథమును బలశాలిగా పొంది
వీర గర్వము తోడ విర్ర వీగె
చక్రవర్తి యతడు సంశయించక నెల్ల
దాన మొసగునట్టి ధర్మ రాజు
గురువు శుక్రుని మాటలు గురితొ చేసె
నిష్ఠ తోడుత యాగాన నిధుల నివ్వ
పొట్టి బాలుడే తెంచె నా పురము,నడిగె
మూడు యడుగుల నేలను ముద్దు లొలుక

**అ**దితి గర్భమందు యవతరించిన హరి
వామనుడతడు బలి వధకు,భూమి
పాదముంచెను ,మలి పాదమాకాశమున్
మూడు యడుగు బలికి మూడె నపుడు

**ప**రశువు ధరించి వధ చేసె పాలకులను
కార్తవీర్యుని క్రోధాన కాటి కంపె
బ్రాహ్మణునికి జన్మించిన భార్గవుడిగ
విష్ణు ధనుసుచే రాముని విశద పరిచె

కర్ణ గురువు గ భారత ఖ్యాతి పొందె
ఆరు యవతార సిద్ధినన్  యవని  తెల్పె

**రా**ముని యవతార రమణీయ గుణములన్
కీర్తింతును చెవుల కింపుగాను
క్రోధమును జయించి కోదండ  రాముడు
కురిపించు ప్రేమల కుశలమడిగి
తండ్రి మాటను పట్టి తాపసి వలె మరి
ధర్మాచరణనందు దారి చూపె
దశకంఠు దండించి ధరణిజ తోడ్కొని
ధర్మము నిలబెట్టి ధరణి తెలిపె

తేనె లొలుకు పలుకు తేజస్సు రూపము
మధుర హాస మివ్వ మంది మెచ్చు
సకల జీవ రాశి సంక్షేమ దాయకా!
నడచు ధర్మ మూర్తి నడత తెల్పు

ఆజ్ఞ పాలనందు ఆదర్శ పురుషుడు
సీత పత్ని తోడ  చెలిమి మెచ్చు
భాతృ మమత  లోన బాటను చూపెను
నేర్చు గుణము లెల్ల  నేరు గాను

దేవకి పుత్రుడై దేవుని లీలలన్
నవనీత చోరుడై నందునింట
మాయలో ముంచెత్తి మరిపించె యాదవుల్
ముద మిచ్చె సర్వదా మురళి ధరుడు
రసకేళి కావించి రాక్షసుల్ మర్దించె
గోపికల నడుమ గోకులమునను
**కృ**ష్ణుడై సమరాన కర్తవ్య విముఖుడు

పార్థుకి గీతతో పట్టి నిలిపె

సంధి సేయ పెడలె సామరస్యము తోడ

సారథిగ కదిలెను సమర భూమి

సాధు జనుల కాచె సం రక్షకునిగాను

దమన హరణ నిలిపె,ధర్మ ధరణి

**బు**ద్ధుడై వెలసెను బుధ వర్గమును సేయ

విష్ణువు తేజస్సు వెలిగె శోభ

జబ్బులు,చావును,జరయును హేతువుల్

శోకమన్నెరుగగ శోధ చేసె

సత్య వర్తనములు సాధనల్ జ్ఞానపు

పరిపూర్ణతేనన్న పరమ గురువు

హింసను విడి జన హితమును కోరుటే

సంతృప్తి బతుకుకు సర్వ నుతము

**గౌ**తమునిగ పుట్టి గౌరవమ్మును పొందె

బోధి చెట్టు నీడ బుద్ధుడయ్యె

మతము బోధ,హితము మనిషికి ధ్యానము

మంచి కర్మ చేయ మంచి జరుగు

**క**లికి యవతారమును దాల్చు కమల ధరుడు

హరియె కలియుగాంతమునందు హతము చేయు

మ్లేచ్ఛులన్నాపదల కూల్చి మేటి నీతి

నిలుప నశ్వరూఢుగ వచ్చు నిజము తెలియ

**మ**త్స్య రూపును దాల్చి మహిమాన్వితోషధి

జలధిని దాటించి జనుల కాచె

నీటిలో తిరుగాడు నీళ్లనే మింగుగా

గమ్యము చేరేటి గడుసు చేప

యత్నము చేయగ యమృతము పొందగ

ఆధారముగ  నిల్చె మధన వేళ

**కూ**ర్మ రూపును దాల్చి కోరగ బోధించె

స్థిర చిత్తమున గెల్వ సిరులు వచ్చు

పంది రూపు గట్టి ప్రజ్ఞను చూపించ

ఆత్మ జ్ఞాన పధము యధిక ఫలము

నారసిం హ రూపు నరులకు కనువిప్పు

అధికమౌ దురాశ యంత మవ్వ

**మా**నవ రూపులో మహిలోన ధర్మము

నడత లో రాముడై నడచి చూపి

దశకంఠు దండించి ధరణిజ తోడ్కొని

ధర్మము నిలబెట్టి ధరణి తెలిపె

విప్ర తనయుడుగ వీరుడై పరశువున్

తునిమెను రాజుల దుష్ట మణచ

జామదగ్ని తెలిపె జగదీశు రాముని

**భా**ర్గవుడు గురువే భారతమ్ము

మాయ చూపుచు మర్దించి మరపు నిచ్చె

మాధవుడు చూపె ధర్మము మహిమ తోడ

బాధ మూలము తెలియగ బతుకులోన

బుద్ధ మతమును పుట్టెగ బుధులు వెలయ

❖❖❖❖❖




మహిళలందరికీ వరలక్ష్మీ వ్రత పండుగ శుభాకాంక్షలు


Dr. Murali Thiruvengadam
MBBS, FRACGP
Principal GP, Conjoint Lecturer
Western Sydney University
Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam
P: (02)88891383 | F: (02)86254326
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE


Bulk Billing
OPEN 7 DAYS
New Medical Centre at
Quakers Hill
Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm
G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763
88891383
Fax: 86254326
www.railwayroadmedical.com.au

# గుర్తుకొస్తున్నాయి

- కళాబ్రహ్మ, సేవామహాత్మ, శిరోమణి

**డా॥ వంశీ రామరాజు**

హైదరాబాద్



చారిత్రాత్మకమైన ఒక సంఘటన చెప్తాను. 1975నుంచి నా సాంస్కృతిక గురువు, కళాబంధు డా॥ టి. సుబ్బిరామిరెడ్డిగారు. 1977లో నాకు ఫోను చేసి నన్ను అర్జంటుగా రమ్మన్నారు. రెడ్డిగారు రమ్మంటే ఉన్నపళంగా వెళ్ళిపోవడమే. అంతటి ఆత్మీయత ఆయనతో నాకున్నది. నేను వెళ్ళేటప్పటికి ఇద్దరు వ్యక్తులు ఆయన ఇంట్లో కూర్చుని ఉన్నారు. నేను అప్పటికే వంశీ సంస్థ ద్వారా కొంత ప్రసిద్ధుణ్ణి కాబట్టి వాళ్ళు లేచి నుంచుని "మీ కోసమే చూస్తున్నాం" అన్నారు. "రెడ్డిగారు బయటకి వెళ్ళారు. వచ్చేవరకు మీతో మాట్లాడమన్నారు' అన్నారు. 'మాది ట్విన్ సిటీస్ ఎన్.టి.ఆర్. కల్చరల్ అసోసియేషన్" అంటూ పూర్ణ చంద్రరావు కార్యదర్శి, లక్ష్మీపతిరావు అధ్యక్షుణ్ణి అని పరిచయం చేసుకున్నారు. "మేము 15.8.1977 రోజున రవీంద్రభారతిలో డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారిని సత్కరించదలుచుకున్నాము, వారికి ఆంధ్రా యూనివర్సిటీవారు 'కళాప్రపూర్ణ' ఇచ్చిన సందర్భంగా. దీనికి ఎన్.టి. రామారావుగారు కూడా రావడానికి అంగీకరించార"ని చెప్పారు. నిజంగా అది ఒక చారిత్రాత్మక ఘట్టమే! అప్పటికే ఎన్.టి.ఆర్., ఎ.ఎన్.ఆర్. ఫ్యాన్స్ పోటాపోటీగా ఉండేవారు. "మీరు ఈ కార్యక్రమ నిర్వహణకు ఉత్సవ సంఘ సలహాదారులుగా ఉండి సహకరించాలన్నారు. ఈ లోపల టి. సుబ్బిరామిరెడ్డిగారు రావడం "అన్నీ మాట్లాడేశావా? ఆ విషయాలన్నీ జాగ్రత్తగా చూడు" అని చెప్పి లోపలికి వెళ్ళిపోయారు.

పూర్ణచంద్రరావు, లక్ష్మీపతిరావు వారితో ఇంకెవరైనా ఉన్నారేమో నాకు గుర్తులేదు, చాలా మంచివారు. ఎందుకంటే మేము కార్యక్రమం చేస్తుంటే మధ్యలో ఈయన పెత్తనమేమిటని వాళ్ళు అనుకోలేదు. వారికి ఆ కార్యక్రమ నిర్వహణలో సహకరించాము. ఏమేమి జరిగింది, ఎవరు వచ్చారన్నది ఇక్కడ అప్రస్తుతం. సినీ హెరాల్డ్ మాత్రం ఆ కార్యక్రమ వివరాలు బాగా కవర్ చేసింది.

ఇక్కడ విషయమేమిటంటే ఎన్.టి.ఆర్.గారు, ఎ.ఎన్.ఆర్.గారిని సత్కరించడమే చారిత్రాత్మక ఘటన. ఒకే వేదిక మీద వారు కలవడం ఆ రోజుల్లో ఎవరూ ఊహించని విషయం. టి. సుబ్బిరామిరెడ్డిగారు అప్పటికీ, ఇప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాల

నిర్వహణలో దిట్ట. అద్భుతమైన, అనూహ్యమైన ఆ చారిత్రాత్మక కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహించారు. కార్యక్రమం మొత్తానికి హైలైట్ ఏమిటంటే ఒకే పూలదండతో ఆ నటద్వయాన్ని టి. సుబ్బిరామిరెడ్డిగారు సత్కరించడం అద్భుతదృశ్యం. అప్పటివరకు ఒకే దండతో ఎవరినీ సత్కరించడం జరగలేదు. ఆ తరవాత అనేకమందికి ఒకే దండతో సత్కారం జరిగింది. సుబ్బిరామిరెడ్డిగారు సత్కరించిన అనంతరం నేను, అంకరాజు సాయిభాస్కర్ పుష్పగుచ్ఛాన్ని బహూకరిస్తున్న ఫోటో అది. గళ్ళ చొక్కా వేసుకుని సన్నగా ఉన్న నేను, తల కొంచెం కనిపిస్తూ సాయిభాస్కర్, ఎన్.టి. రామారావుగారి పక్కన అందగాడు, మా గురువుగారు టి. సుబ్బిరామిరెడ్డిగారు కనిపిస్తున్నాం. 1972 నుంచి నా సాంస్కృతిక జీవితమంతా స్వర్ణయుగ మహోత్సవాలే!





ఆతరువాతి కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారకరామారావుగారు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డీ, పద్మభూషణ్, నటసామ్రాట్ డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారు కూడా నన్నెంతో ప్రేమగా సత్కరించడం నా అదృష్టం. ఆ ఫోటోలు కూడా చూడండి.



# వాహిని ఈ మాసపు ప్రశ్నావళి

**'వాహిని'** మాసపత్రికలో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిలో **ఒకరికి Just Cakes** వారిచే $25 విలువ గల Gift Voucher కానుకగా అందించబడుతుంది. సమాధానాలు Vahini@sydneytelugu.org e-mail కు జూలై 30 వ తేదీలోగా పంపగలరు.

**మీకు తెలిసిన ఒక తెలుగు కవి గురించి ఐదు పంక్తులలో రాసి పంపండి.**




**గత మాసపు ప్రశ్నావళి సమాధానం:**

యతిః పద్య పాదము లోని మొదటి అక్షరానికి, అదే పాదములోని మరొక గణము యొక్క మొదటి అక్షరానికి యతినియమం వున్న చోట యతి కుదరాలి.

జవాబు:

పద్య పాదంలో మొదటి అక్షరానికి యతి అని పేరు.

**శ్రీమతి జానకి వనం, హైద్రాబాద్**

**శ్రీమతి పద్మ మల్లెల, సిడ్నీ - ఈ మాసపు ప్రశ్న విజేత**

యతి నియమం

❖❖❖❖❖

# వాహిని పాఠకుల స్పందన

ఈ మాసపు ప్రశ్న రచయిత/రచయిత్రి పరిచయం చేసే అంశాన్ని ప్రవేశ పెట్టిన సంపాదకురాలు శ్రీమతి విజయ కు అభినందనలు. మనకు తెలియని సాహిత్యాభిలాషులను పరిచయం చేసే ఈ అంశం ప్రశంశనీయం.నటుడు శ్రీ చంద్రమోహన్ గారి సతీమణి శ్రీమతి జలంధరగారి పరిచయం ముదావహం. గత సంవత్సరం నుండి ఆస్ట్రేలియా లోని,ముఖ్యంగా సిడ్నీలోని తెలుగు భాషాభిమానులందరికోసం మొట్టమొదటిసారిగా సాహిత్య సదస్సును వాహిని సంపాదకురాలు ప్రారంభించటం కూడా క్రొంగొత్త ఆలోచన.ఇలాద్వితీయ వార్షికోత్సవం జరుపుకోవటం ప్రశంశనీయం.మాతృదేశంలో కవిసమ్మేళనాలు చేసుకునే అవకాశం వాటిలో పాలుపంచుకునేందుకు తగినసంఖ్యలో అభిమానులూ వుంటారు.ఈ దేశాలలో మనకివున్న పరిధిలో మాతృభాషలోని మాధుర్యాలను స్మృతించుకోవటానికి ఇది ఒక వేదిక అనుకోవాలి. దానికి సిడ్నీ తెలుగు అసోసియేషన్ చేయూత నిచ్చి ముందుకు నడిపించటం ఆనందదాయకం

**శ్రీమతి జయ రవిచంద్ర, J.P, సిడ్నీ**

నమస్కారం. నేను తెలుగువాహిని జూన్ సంచిక ఇదే మొదటిసారి చదవడం. గీతాభాష్యం తో ప్రారంభమైన వాహిని నన్ను చాలా ఆకట్టుకుంది. అందమైన కదంబమాల లాగా కథలు, జోకులు, కవితలు, సంగీతం, సాహిత్యం మేళవించి రంగరించి అన్ని వయసుల వారికి అన్ని అభిరుచుల వారికి ఆసక్తిదాయకంగా ఉంది.

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు గారి ఎన్నికల హాస్య ప్రహసనము, సరసి గారి సున్నాలు హాయిగా నవ్వించాయి. సమయోచితమైన ముఖచిత్రంతో భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా ఉంది వాహిని. కొత్త బట్ట కవితలో ఆఖరి మాటలు అద్భుతంగా కుదిరాయి. జలంధర గారి 'పున్నాగ పూలు' పుస్తక పరిచయం చాలా బాగుంది. చావలి విజయ గారి 'కరోనా పాఠాలు' నిజంగా అందరూ నేర్వవలసినవే. ఎన్ని లాక్ డౌన్లు వచ్చినా తలబగ్గని తెలుగువాడి తీరు చక్కగా వర్ణించారు విజయ గారు. స్థానిక కాలమానం ప్రకారం తెలుగు క్యాలెండర్ సంచికలో జోడించడం మంచి ప్రయత్నం. శరత్ చంద్ర గారు పాలగుమ్మి విశ్వనాథం గారు గురించి రాసిన పరిచయాలు, పిల్లలకు నేర్పే 'బాలవాహిని', 'సంగీత నాదామృతం' శీర్షికలు ఈ తరం వారికి ఎంతో ఉపయోగకరం.

కథల కవితల లతలు అల్లిన
పూల పందిరి తీరుగా తేట
పలుకుల తెలుగు నింపిన
సాహితీ సమ్మోహిని - వాహిని

**ఈ తెలుగు వాహిని భాగీరథి వలె నిరంతరం తెలుగు జీవనదిగా ప్రవహించాలని కోరుకుంటూ..**

**అభినందనలతో**

**శ్రీమతి రాధిక మంగిపూడి, సింగపూర్.**

- వాహిని పత్రిక చాలా బాగుంది. శ్రీమతి విజయ గారు రాసిన ఇడ్లీల కథ సూపర్బ్. చరిత్రలో,పురాణాలనాటి ఇడ్లీల రుచిని ఆస్వాధించేలా రాశారు. ఒక సమగ్రమైన తెలుగు సాహిత్య మాసపత్రికగా వాహిని ఉంది. చాలా సంతోషం.

**శ్రీ ఆంజనేయులు పైడిపాల, హైద్రాబాద్**

యోగాతో ఆరోగ్యం... జూన్ నెల వాహిని ముఖ చిత్రం కనులకు విందుగా ఉంది... విజయగారి సంపాదకీయంలో, అప్రమత్తతతో ఉండమని, మనసుకు ధైర్యాన్ని ఆపాదించుకుని ముందుకు సాగాలని బాగా చెప్పారు... కొరోనా ఎంతో మందిని వెనుకకు లాగుతోంది... మీరిచ్చిన స్వాంతన అందరికి ధైర్యాన్ని ఇస్తుంది...

మమకారాలకు లోబడి స్వధర్మాన్ని నిర్వర్తించలేక పోయిన వారికి భగవద్గీతను అన్వయిస్తూ చక్కటి ఉదాహరణతో శ్రీ పెయ్యేటి రంగారావుగారు, అందరికీ అర్థం అయ్యేలా విపులంగా విశదీకరిస్తున్నారు... భగవద్గీతలో 'అర్జున విషాద యోగం' నేటి యువతకు అర్థమయ్యేలా వివరించారు...

నోరూరించే ఇడ్లీల ప్రాశస్త్యం, చక్కటి ఫోటో, చెదరని హృదయం ఉండదేమో... అద్భుతం విజయగారు... ఇడ్లీ చరిత్ర బాగుంది... మీరు చెప్పినట్లుగా, 'బాబాయి హోటల్' లో వీటి రుచి చూడాలి... ఆరోగ్యానికి, తేలికగా జీర్ణమవటానికి ఇడ్లీ చాలా మంచిది...

శ్రీ పెయ్యేటి రంగారావుగారి 'సహనానికి సరిహద్దు' చెరిపేయటం బాగుంది... అడుగడునా పురుషాధిక్య సమాజంలో స్త్రీ పడే వేదనకు ఫుల్ స్టాప్ పెట్టాలి... ఎప్పుడూ ఎవరో ఒకరు ఆమెలోని భయం పెంచుతున్నారు, వెనుకకు లాగుతున్నారు... ఆలోచనాత్మకంగా ఉంది...

కొరోనా గృహ నిర్బంధంలో తెలుగువారు తమ జీవితాలను ఎలా మలుచుకున్నారో విజయగారు చెప్పిన విధానం బాగుంది... 'మిన్ను విరిగి మీద పడ్డా తనకున్న పరిధిలో పరిస్థితులను చక్కపెట్టుకోగలిగే సమర్థులు మన తెలుగువారు', చక్కటి పోలికలతో మన తెలుగువారి పద్దతులను బాగా వివరించారు... 'ఎక్కడైనా, ఎలాగైనా బ్రతికేయగలడు సగటు తెలుగువాడు'... ఇది అందరు అంగీకరించాల్సిన నిజం...

సరసిగారి కార్టూన్లు సమాజానికి ఉపయోగకరంగా, హాస్యాన్ని జోడించి ఉన్నాయి... టెక్నాలజీ మన జివితంలో ఎంత ప్రధానమవుతుందో సరసిగారి కార్టూన్ లో అందించిన మెసేజి బాగ వివరించింది... 'సున్నాలేద్దాంరా' అంటూ సరసిగారు ఆ సున్నాలకు, కొరోనాను అన్వయించి అందించిన జోక్స్ బాగున్నాయి...

శ్రీమతి విజయ చావలిగారి 'కొరోనా పాఠాలు బాగున్నాయి' కాలం ఆగలేదు కానీ, భావం మారింది మనిషిలో, తన పొరుగు కూడా బాగుండాలని, బాగా చెప్పారు... నేను నుండి మనం అనే కొరోనా పాఠాలు ఆదర్శప్రాయమే కదా...

డా. పద్మ మల్లెల గారి 'సంగీత నాదామృతం' సంగీత ప్రియులకు ఉపయోగకరంగా ఉంది... శ్రీమతి విన్నకోట దుర్గగారు 'మా విశ్వనాథం మాష్టారు' అంటూ వారి గురువుగారిని పరిచయం చేసిన విధానం బాగుంది...

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి 'కత్తి పోటు – కలం పోటు కథలో ఎవరి గొప్పతనం వారిది అంటూ పిల్లలకు మంచి నీతులు బోధించారు...

టీ వి లో వార్తా విశ్లేషణపై వంగూరి చెట్టెన్ రాజుగారి వ్యంగ్యం చాలా బాగుంది...

ప్రతి నెల మాదిరిగానే ఈ నెల వాహిని కూడా ఆద్యంతం ఆసక్తికరంగా చదివించింది...

**శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్**

. ❖❖❖❖❖




# నా భాష నా ఉనికి

శ్రీ సతీష్ బాబు వరదరాజు, సిడ్నీ

ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలో చాలా మంది తెలుగులో సరిగా రాయటం, చదవటం, మాట్లాడటం లేదు. మన మాతృభాష పై మన తెలుగునాట దిగజారిపోతున్న పరిస్థితిపై ఆవేదనతో రాసిన ప్రయత్నమే నా ఈ చిన్న వచన కవిత

మనమందరూ ఈ విషయాన్ని గుర్తించి మన వంతు గా తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధి కై ప్రతిఒక్కరు కృషి చేయవలసినదిగా చేతులెత్తి నమస్కరించి  కోరుకుంటున్నాను.



నా భాష లేకపోతే నేనెవరండీ

ఈ మధురమయిన తెలుగు బాషా లేకుంటే మనమెవరమండీ

ఈ భాషే కదండీ ఈ రోజు మననందరిని కలిపింది

ఈ భాషే కదండీ దేశ భాషలందు లెస్స అనిపించుకుని మనకు వన్నె తెచ్చింది.

ఈ భాషే కదండీ ప్రపంచంలో ద్వితీయ సుందర లిపిగా ఎన్నికై తెలుగోడికి గౌరవం తెచ్చింది

ఈ భాషే కదండీ ప్రపంచ చరిత్ర కారురాలచే 'ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్' అని ప్రశంసలందుకొంది.

ఈ భాషే కదండీ ఎన్నో వందల, వేల సాహితీవేత్తల ద్వారా మనకు లెక్కలేనటువంటి పద్యాలు, గద్యాలు, శతకాలు, కవితలు, సాహిత్యాలను, సంస్కృతిని పంచి పెట్టింది.

ఈ భాషే లేకుంటే నేనీరోజు గర్వంగా చెప్పుకొనే ఈ లెక్క లేనన్ని తెలుగు గ్రంధాలు ఎక్కడివండీ?

ఈ భాషలేక పోతే నేనెవ్వరో,మీరెవ్వరో, మనమెవ్వరో, మన పూర్వీకులెవ్వరో , మన భావితరాలు వారెవ్వరో

కృూరంగా చెప్పాలంటే ప్రస్తుతం నా భాష చావు, బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది,

నా భాషే చచ్చిపోతే నా సంస్కృతి  చచ్చిపోయినట్లే

నా సంస్కృతి లేకపోతే నేనెవర్ని, మీరెవ్వరు, మనమెవ్వరు, మన ఉనికేంటి?

మేల్కొరా తెలుగోడా, మన బాషాను కాపాడుకోరా ఓ తెలుగోడా

మనమందరం మన భాషను కాపాడుకొనేందుకు మన వంతు కృషి చేయాల్సిన అవసరం వచ్చింది. మన భాషను కాపాడుకుందాం! మన ఉనికిని చాటుకుందాం!

జై తెలుగు తల్లీ!

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

MOST SECURE SAFE DEPOSIT BOXES

OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



PH: 02 8326 7907

aravaults.com.au

డా. పద్మ మల్లెల, సిడ్నీ



ఇంత వరకూ వాహిని ద్వారా చాలా సంగీత పరమయిన సాంకేతిక విషయాలను అంతే కాకుండా త్యాగరాజ స్వామివారి కృతులలోని సొబగులను మీ అందరితో పంచుకున్నాను. అయితే ఇప్పుడు త్యాగరాజస్వామి వారి రచనలే కాక కర్ణాటక సంగీత ప్రపంచం లో ఇంకా చాలా మంది వాగ్గేయ కారులు తమ రచనలలో చక్కని సాహిత్య ప్రక్రియలను పద వైవిధ్య సౌరభాలను మనకందించారు. ఉదాహరణకి జనరంజని అనే ఒక అపురూప రాగంలోని ఒక అపురూప వర్ణం లోని సాహిత్యం పరిశీలిద్దాం.ఈ వర్ణం తమిళ వాగ్గేయ కారకులైన టైగర్ కె. వరదాచార్యుల వారిది. ముందుగా ఆ వర్ణంలో సాహిత్యం చూద్దాం.

పల్లవి:

'వనజాక్షి నిన్నే కోరి వలచి యున్నది

వరానన వడలని మోమున'

ఇక్కడ పరిశీలిస్తే పల్లవిలోని 2 వాక్యాలు వకారంతో మొదలయినాయి. వరానన అనే పదం చాలా నూతన ప్రయోగం. చక్కని, ఉత్సాహ పూరితమైన ముఖము గల తామర పూవు వంటి కనులు గల తల్లి అని అర్థం స్ఫురిస్తుంది. ఇక్కడ 'వడలని మోము' అనేది ఒక కొత్తనుడికారం గా అనిపిస్తుంది. English లో చెప్పాలంటే with fresh face అని.

అనుపల్లవి:

'ఘనుడైన శ్రీ వీక్షణ్య నిలయ

మనసుంచి మదాంధమును పోనిచ్చి బ్రోవుము'

శ్రీ అంటే లక్ష్మీ దేవి అనుగ్రహ ధృక్కులతో ఉరమందు నిలిచి యున్న గొప్పవాడు వెంకటేశుడవైన నీవు మా యందు మనసుంచి మాలోని మద మాత్సర్యాలను పోగొట్టి రక్షించ మని ఈ వర్ణం రచించిన వరదాచారి గారు వేడుకొంటున్నారు.

చరణం:

మనవ్యాలకింప వేమయ్యా

ఈ వాక్యంలో సాహిత్య సౌబగైన ప్రశ్నార్థకం కనపడుతుంది.

ఇప్పుడు అందరికీ చిర పరిచితమైన క్షీరాబ్ధి కన్యకకు అనే అన్నమయ్య కీర్తనను పరిశీలిద్దాం.ఇది ఒక చక్కనయిన మంగళ ప్రదమయిన కీర్తన. ఈ కీర్తనలో అన్నమయ్య అమ్మవారికి రక రకాల హారతుల గురించి వర్ణించారు. ఒక రకంగా ముద్దు గారే యశోద అనే కీర్తనలో అయ్యవారిని నవరత్నాలైన ముత్యము, పగడము, గోమేధికము ఇంకా వజ్రము ఆదిగా గల నవ రత్నాలతో పోల్చారు. అలాగే పైన పేర్కొన్న క్షీరాబ్ధి కన్యక కీర్తనలో అమ్మవారికి కర్పూరపు,ముత్యాల, మాణిక్యాల మరియు నానావర్ణాల నీరాజనాలను సమర్పించారు అది ఈ క్రింది కీర్తన యొక్క సాహిత్యంలో అర్థమవుతుంది. కీర్తన ఆసాంతం అమ్మవారిని తామర పూవుతో పోల్చారు. ఇంకా వివరంగా చూస్తే అమ్మవారు ఎంత సున్నితమైన, లాలిత్యం గల తల్లో వివరించారు.

పల్లవి:

క్షీరాబ్ధి కన్యకకు శ్రీ మహాలక్ష్మికి నీరజాలయకును నీరాజనం

క్షీరాబ్ధి అనగా పాలసముద్రం లో ఉద్భవించి, నీరజాలయ అంటే తామరపువ్వులో నివసించే తల్లికి నీరాజనం.

'జలజాక్షి మోమునకు జక్కవ కుచంబులకు

నెలకొన్న కప్పురపు నీరాజనం'

అనగా చక్కని తామర రేకుల వంటి కన్నులు కలిగి అందమైన వక్షోరుహములు కలిగిన అమ్మకు చక్కని కర్పూరపు నీరాజనం. తరువాత వరుస

'అలివేణి తురుమునకు హస్త కమలమ్ములకు నిలువు మాణిక్యముల నీరాజనం'

తలలో చక్కని పూలు తురుముకుని, తామర పూవుల వంటి సుతారమైన చేతులు కల తల్లికి ఆవిడ నిలువెత్తుగల మాణిక్యాలు అంటే వజ్రాల తో కూర్చిన నీరాజనం.

చరణం:

'చరణ కిసలయములకు సకియంభోరులకు

నిరతమగు ముత్తేల నీరాజనం'

ఇక్కడ గమనించ వలసిన సాహిత్య సౌబగు ఏమిటంటే అమ్మవారి వివిధ శరీర భాగాలను తామర పూవులతో పోల్చటం అంటే చక్కని ఉపమాలంకార ప్రయోగాలు. అంటే అన్నిటిని ఒకే పూవుతో వివిధ రకాలుగా పోల్చటం కృతికర్త యొక్క సాహిత్య అభినివేశానికి నిదర్శనం. ఇక ఈ చరణం లో

అమ్మవారి లేచిగురులవంటి వంటి పాదాలకు, చక్కని తామరల వంటి ఉరువులు(అంభోరువులు) కల తల్లికి నిరంతరమూ ముత్యాలతో కూడిన హారతి.

పై చరణంలో అమ్మవారి చేతులు తామర పూలతో పోల్చ బడ్డాయి. అదే తరువాతి చరణంలో ఆవిడ ఇతర అంగాలు తామరలు గా కీర్తించ బడ్డాయి.

‘ అరిది జఘునంబునకు అతివ నిజ నాభికిని నిరతి నానావర్ణ నీరాజనం’

ఈ వాక్యంలో అమ్మవారి కటిసౌందర్యం మొదలయిన వాటికి నిరంతరం అనేక రంగులతో కూడిన నీరాజనం.

ఇక మూడవ చరణంలో

‘పగటు శ్రీ వేంకటేశు పట్టపు రాణియై నెగడు సతి కళలకును నీరాజనం

జగతి నలమేల్మంగ చక్కదనముల కెల్ల నిగుడు నిజ శోభనపు నీరాజనం’

ఈ విశ్వంలో అత్యున్నతంగా ప్రకాశించే వేంకటేశ్వరునికి పట్టపు రాణిగా వెలుగుతున్నటువంటి అలమేలుమంగ యొక్క కాంతులకు ఈ ప్రపంచంలో నిండి యున్నఆ జగన్మాత యొక్క చక్కదనాలకు అత్యున్నతమైన కాంతులతో అలరారు నీరాజనం అని అమ్మవారికి ఆత్మార్పణం గావించుకొన్న అన్నమయ్య కవితా సౌబగులకు మనం నీరాజనం పలుకుదాం.

ఇదే కోవలో సంగీత మూర్తి త్రయంలో ఒకరైన శ్యామశాస్త్రుల వారి అతి ప్రఖ్యాతి గాంచిన భైరవి రాగంలోని కామాక్షీ స్వరజతులో కూడా ఇటువంటి సాహిత్యపు అందాలను గమనించవచ్చు. ఉదాహరణకు ఈ స్వరజతిలోని మొదటి స్వర సాహిత్యం ఈక్రింది విధంగా ఉంది.

‘కుంద రదనా కువలయ నయనా తల్లి రక్షించు’

కుంద అనగా అడవిమల్లె. అటువంటి పుష్పముతో అమ్మవారి మోమును పోల్చారు., ‘కువలయ’ అంటే మళ్ళీ తామర రేకులవంటి కన్నులు గల తల్లీ రక్షించు అనే వరుసల అర్థం పైన పేర్కొన్న అన్నమయ్య కీర్తనలలోని సాహిత్యం ఒకేలాగ ఉండటం గమనార్హం.

https://www.youtube.com/watch?v=TpxgVcdQzTQ

❖❖❖❖❖

చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు

కొంచమైన నదియు కొదువకాదు

విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాన్ని ఇస్తుంది. మనసు దానిమీదలేకపఒతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నదైనా పెద్ద చెట్టై విస్తరిస్తుంది కదా.




SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

# మహిమ

శ్రీమతి డి. కామేశ్వరి, హైద్రాబాద్

## సీరియల్ మొదటిభాగం

మహిమ

**"సో,** యూ ఆర్ ఫ్రమ్ 'ముద్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్స్' అహ్మదాబాద్ ! అయామ్ ఇంప్రెస్‌డ్ విత్ యువర్ బయోడేటా" మహిమ బయోడేటా కాగితాలు పరిశీలిస్తూ అవినాష్ జైన్ అన్నాడు.

"థాంక్స్ సార్ ! మీ ప్రకటన నన్నూ ఇంప్రెస్ చేసింది. 'మీలో భావుకత ఉందా ? భావాన్ని మాటల్లో పొదగగల సృజనాత్మకశక్తి మీలో ఉంటే, మీరే మాకు కావాల్సినవారు' ప్రకటనలోని వాక్యాలను తన నోటివెంట వినిపిస్తూ, మహిమ చిరునవ్వు నవ్వింది.

ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థి అంత నిర్భయంగా, అంత ఆత్మవిశ్వాసంతో ప్రవర్తించడం తనకు నచ్చినట్లు అవినాష్ ముఖంలో మెచ్చుకోలు. పక్కనే కూర్చున్న కొడుకు విశాల్ వంక భావగర్భితంగా చూశాడు. ఆమెనే పట్టిపట్టి చూస్తున్న కొడుకు కళ్ళల్లో మెరుపు ఆయన దృష్టిని దాటిపోలేదు. ఈసారి కాగితాల మీదనుంచి మహిమ ముఖం వైపు తిరిగింది ఆయన చూపు. తెలుపు పసుపు కలిసిన ఛాయ, భుజాలవరకు కత్తిరించిన జుత్తు, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే కళ్లు. సగం చేతుల కుర్తా, లూజు సల్వార్, మెడకి వేలాడుతున్న చున్నీ, కుడిచేతికి రెండు బంగారు గాజులు, ఎడమచేతికి వాచి, వేలికి చిన్న ఉంగరం, చెవులకి చిన్న డైమండ్ దుద్దులు, నుదుట బొట్టు, కళ్లకి కాటుక. సింపుల్‌గా ఉన్నా ఏదో తెలియని హుందాతనం, దర్జా ఆమె వేషంలో కనిపించింది.

"సో, యూ థింక్ యు హేవ్ గాట్ ఆల్ దట్ క్వాలిటీస్" చిరునవ్వుతో అడిగాడు.

"అందుకేగా ఇంటర్వ్యూకి వచ్చాను" అదే చిరునవ్వుతో జవాబిచ్చింది.

"ఓకే, లెటజ్ సీ !" అంటూ ఒక్క క్షణం ఆలోచించి, "చూడండి మిస్ మహిమ ఒక డోర్‌మేట్ ప్రకటనలో 'మీ పాదాల ముందు మా అందాలు' అని ఉంది. అది అంత సహజంగా ఉందని నాకనిపించలేదు. అవే పదాలు ఉపయోగిస్తూ అంతకంటే అర్థవంతంగా, సహజంగా ఉండేట్టు మార్చి చెప్పగలరా?" అని అడిగాడు.

మహిమ ఒక్కక్షణం ఆలోచించి ... "మా అందాలు మీ పాదలముందు" అనాలి. కాని నాకెందుకో 'మా అందాలు మీ పాదాలకోసం' అంటే ఇంకాస్త అర్థవంతంగా ఉంటుందనిపిస్తోంది".

మొహంలో భావం మార్చకపోయినా ఆయన కళ్ళల్లో ప్రశంస కనపడింది. "సరే, ఒక కొత్త డిటర్జెంట్ పౌడరు మార్కెట్‌లోకి రావాలి. ఎన్నోరకాల సబ్బులు, పౌడర్లు ఉండగా కొత్త ప్రోడక్ట్‌ని ఆకర్షణీయంగా మార్కెట్ చెయ్యాలంటే ... ఎంతో ఆకర్షించే, ఆకట్టుకునే ప్రకటన ఉండాలి. అలాంటి ఒకటి ఏదన్నా చెప్పగలరా ?" కంపెనీ డైరెక్టర్ విశాల్ అడిగాడీసారి. మహిమ రెండు నిమిషాలు కళ్లు మూసుకుంది. తరువాత కళ్లు తెరిచి విశాల్ వంక సూటిగా చూస్తూ "మా కొత్త డిటర్జెంట్ పౌడరునే వాడమని మేము చెప్పము. కానీ వాడితే మాత్రం మీరు మమ్మల్ని క్షమించరు ... 'ఇన్నాళ్లు ఆలస్యం చేసినందుకు' ! ప్రజలను పాజిటివ్ అప్రోచ్ కంటే నెగెటివ్ అప్రోచే ఎక్కువ ఆకర్షిస్తుందని నా ఉద్దేశం" నిబ్బరంగా ఇద్దరివంకా చూస్తూ అంది మహిమ.

ఒక్కక్షణం ఇద్దరూ విస్మయంగా చూస్తుండిపోయారు. తరువాత తేరుకుని చప్పట్లు కొట్టి, "వెల్ సెడ్ మహిమ" అన్నాడు అవినాష్ ఆనందంగా. విశాల్ అయితే అభినందనపూర్వకంగా చూస్తుండిపోయాడు.

"సరే, ఇది చెప్పండి. ఒక ప్రొడక్షన్ తయారీలో ప్రకటనల కోసం ఎంత వరకు ఖర్చుపెట్టడం సబబుగా ఉంటుంది ?" అవినాష్ అడిగాడు.

"ఓ ప్రొడక్షన్ బయటికి రావాలంటే వంద రూపాయల్లో ఇరవై రూపాయలు మెటీరియల్ కాస్ట్, ఇంకో ఇరవై ప్రొడక్షన్ కాస్ట్, నలభై రూపాయలు ప్రకటనలకి ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. వందకి ఇరవై శాతం లాభం మిగలకపోతే నష్టపోతారు".

"నలభై శాతం ప్రకటనలకి ఖర్చు చెయ్యడం అవసరమా ?"

"ఆ ఖర్చు తప్పనిసరి. ఏదన్నా వస్తువు తయారుచేయడం సులభమే కానీ, మార్కెటింగ్ కష్టం. వస్తువు తయారయ్యాక ప్రజలలోకి వెళ్లి అమ్ముడవకపోతే ఏం లాభం ? అంచేత ప్రకటనల ఖర్చు తగ్గించి లాభం పెంచుకోవాలనుకోవడం అవివేకం" మహిమ నిష్కర్షగానే చెప్పింది.

"కొత్త ప్రోడక్ట్ సరే, మరి పాతవీ, మార్కెట్‌లో నిలదొక్కుకున్న వాటికీ అంత ఖర్చు అవసరమా ?"

"అవసరమే ! రోజురోజుకీ మార్కెట్‌లోకి ఎన్నో కొత్త రకాల వస్తువులు వస్తున్నాయి. వినియోగదారుడు కొత్తవాటి మోజులో పాతవి మర్చిపోకుండా ప్రకటనలు వస్తుండాలి. అంతగా అయితే ఒక పదిశాతం ఖర్చు తగ్గించుకునే వీలుండచ్చు ..."

"ఈ మధ్య కొన్ని ప్రోడక్ట్స్ లాభాలు తగ్గిపోవడం, కాంపిటీషన్ పెరిగి పోవడంతో ఎక్కువ ఖరీదు పెడితే వినియోగదారులు కొనరని, వెయిట్ తగ్గించి అదే ధరకి అమ్ముతున్నారన్న విషయం బయటికి వచ్చింది. దాన్ని మీరెలా సమర్థిస్తారు ?"

"అవును సార్ ! కొంతమంది చాలా తెలివిగా సబ్బులు, టూత్‌పేస్టులు, సబ్బు పౌడర్లు వగైరా వాటి డిజైన్లు, షేపులు మార్చి వెయిట్ తగ్గించి లోటు భర్తీ చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారన్న వార్తలు వచ్చాయి. అది వినియోగదారుడిని

మోసం చెయ్యడం కిందకి వస్తుంది. ఒకసారి నమ్మకం, విశ్వాసం కోల్పోతే ఆ కంపెనీని జనం నమ్మరు. కనుక అది మంచి పద్ధతి కాదు".

తండ్రీ కొడుకూ మొహాలు చూసుకున్నారు. "ఓకే యంగ్‌లేడీ ! బయట కాసేపు వెయిట్ చేయండి. ఇంకా కొందరున్నారు ఇంటర్వ్యూకి. వారిని కూడా ఇంటర్వ్యూ చేశాక, కొద్ది నిమిషాలలో ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినవారి పేర్లు ప్రకటిస్తాం. గుడ్ డే ..." అన్నాడు అవినాష్ జైన్, కంపెనీ ఛైర్మన్.

"థ్యాంక్యూ సర్" మర్యాద పూర్వకంగా అని మహిమ బయటికి వెళ్ళింది.

ముప్పావుగంట తరువాత మహిమకి లోపలికిరమ్మని పిలుపు వచ్చింది. ఇంటర్వ్యూ అయ్యాక ఎందుకో తను సెలెక్ట్ అవుతానన్న నమ్మకం కలిగింది మహిమకి. ఆ నమ్మకం వమ్ముకాలేదన్నట్లు, "కంగ్రాట్స్ మిస్ మహిమ ! యూ ఆర్ సెలెక్టెడ్ ! మీ జీతం, పెర్క్స్, మీ బాధ్యతలు, మా రూల్స్ అన్ని వివరాలు ఈ ఫారంలో ఉన్నాయి. చదివి మీకు అంగీకారం అయితే సంతకాలు పెట్టి ఇచ్చి వెళ్ళండి. మా నిబంధనలు అంగీకరిస్తే, మీరు రేపే జాయిన్ అవ్వచ్చు" కాగితాలు అందిస్తూ అన్నాడు అవినాష్.

కాగితాలు ఒకసారి చకచక చదివేసి అంగీకారంగా తల ఆడించి, "థాంక్యూ సర్ !" అంటూ సంతకాలు పెట్టింది.

"బై ది బై ... మీకు అకామడేషన్ ఉందా ? మీరు ఉండేది ఎక్కడ ? ట్రాన్స్‌పోర్ట్ ఉందా ?" విశాల్ వివరాలు అడిగాడు.

"నేను వైజాగ్ నుంచి వచ్చాను. ఏదన్నా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ గాని, పేయింగ్ గెస్ట్ అకామడేషన్ గాని చూసుకోవాలి. ప్రస్తుతం మా కజిన్ బ్రదర్ దగ్గర దిగాను".

"అలాగా. ఎందుకడిగానంటే ... ఈ ఆఫీసులో పనిచేసే అమ్మాయిలు ఐదారుగురు కలిసి, దగ్గరలో ఒక అపార్ట్‌మెంట్ అద్దెకు తీసుకుని షేర్ చేసుకుని ఉంటున్నారు. జస్ట్ ఎ మినిట్" అంటూ ఇంటర్‌కమ్ నొక్కి, "సోనీ, మన ఆర్టిస్ట్ సెక్షన్‌లో పనిచేసే సీమని ఒకసారి రమ్మను" అన్నాడు విశాల్.

కాసేపటికి సీమ లోపలికి వచ్చి వినయంగా నమస్కారం చేసింది.

"ఆ, సీమా, ఈమె మహిమ. కొత్తగా మన కంపెనీలో చేరుతున్నారు. ఆమెకి అకామడేషన్ కావాలి. మీ అపార్ట్‌మెంట్స్‌లో ఏమన్నా ఖాళీ ఉందా ? మీ దాన్లో లేకపోతే ఇంకో రెండు మూడు ఉన్నట్టున్నాయి గదా, ఎనీ వేకెన్సీ ?" విశాల్ ఆరాతీశాడు.

"వారం కిందట నయన సింగిల్ బెడ్‌రూమ్ తీసుకుని వెళ్లిపోయింది. తను ఆ రూములో వర్షతో షేర్ చేసుకు ఉండవచ్చు సార్" అంది సీమ.

"సో, మీకు ఈ ఏర్పాటు నచ్చితే సీమతో ఈ విషయం మాట్లాడి, అపార్ట్ మెంట్ చూసుకుని సెటిల్ చేసుకోండి" అవినాష్ ఫైలు తీసుకుంటూ అన్నాడు.

"థాంక్స్ సీమగారు ! అకామడేషన్ వెతుక్కునే బాధ తప్పించారు" బయటికి వచ్చాక మహిమ అంది. "రండి నా క్యాబిన్‌లో కూర్చుని మాట్లాడుకుందాం" సీమ తన సీటువైపు దారితీస్తూ అంది.

ఎస్టాబ్లిష్‌మెంట్... ఇంత పెద్ద కార్పోరేట్ లెవల్లో ఉంటుందని అనుకోలేదు మహిమ. పూర్తిగా ఎయిర్ కండీషన్డ్ ఆఫీసు. అందమైన పరదాలు, పూలగుత్తులు. చిన్న చిన్న క్యూబిక్స్. ప్రతి సీటు ముందు కంప్యూటర్లు. ఎవరి పనులు వారు నిశ్శబ్దంగా చేసుకుంటున్నారు. ఆ అంతస్తులోనే వందమంది దాకా ఉన్నారు. ఒక్కో అంతస్తులో ప్రత్యేకంగా రిసెప్షన్ కౌంటర్. చూస్తుంటే సంతోషంతో మహిమ మనసు నిండిపోయింది. ఇలాంటిచోట ఉద్యోగం దొరకడం తన అదృష్టం. ముద్రా కమ్యూనికేషన్స్‌లో సీటు రావడమే ఒక అదృష్టం అనుకుంటే, చదువవగానే ఇంత పెద్ద అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలో ఉద్యోగావకాశం తన అభిరుచికి తగిన అవకాశం.

"సీమగారూ, మీ ప్లేస్‌మెంట్ ఏమిటి ?" సీమ చూపించిన సీట్లో కూర్చుంటూ అడిగింది మహిమ.

"కాల్ మీ సీమ. గారులు అవి అక్కరలేదు. నేనిక్కడ ఆర్టిస్ట్‌ని. వచ్చిన కాప్షన్స్‌కి బొమ్మలు గీయాలి. పత్రికలలో ప్రకటనలకి".

"ఓ ! చిత్రకారిణి అన్నమాట.  ఐ యామ్ హ్యాపీ టు మీట్ యూ" అంది మహిమ సంతోషంగా.

"మా అపార్ట్‌మెంట్స్‌లో మూడు బెడ్‌రూముల ఫ్లాట్లు రెండు అద్దెకి తీసు కున్నాము.  ఇక్కడ పనిచేసే అమ్మాయిలం కొందరం కలిసి ఒక్కొక్క రూములో ఇద్దరం ఉంటున్నాం.  డ్రాయింగు, కిచెను, డైనింగ్ కామన్.  మూడు గదులకు మూడు బాత్‌రూములు.

"మరి భోజనం ... వంట చేసుకుంటారా అంతా కలిసి ?"

"అబ్బే ... ఈ ఉద్యోగాలతో అంత ఓపిక ఎక్కడ ? ఒక పనమ్మాయి ఉంది.  అన్ని పనులు తనే చేస్తుంది.  ఆరుగురికి వంట, ఇంటిపని అంతా తనే. బాగానే జీతం ఇస్తాం.  ఖర్చు సమంగా పంచుకుంటాం".

"ఓ గ్రేట్ అన్నీ బాగున్నాయి.  నా రూమ్మేట్ ఎవరు" కుతూహలంగా అడిగింది.

సీమ నవ్వి "నేనే ! ఇఫ్ యూ డోంట్ మైండ్ !" వర్ష రూముకి నా రూమ్మేట్ వెడతానంది.

"బాగుంది.  ముందొచ్చి సెటిల్ అయింది మీరు.  మీకే ఏదన్నా అభ్యంతరం ..."

"నో నో ! చూడగానే నువ్వెందుకో నచ్చేశావు.  నిజానికి వర్ష రూములో ఖాళీ ఉంది.  కాని నిన్ను నా రూమ్మేట్ చేసుకోవాలనిపించింది" భుజం తట్టి ఆప్యాయంగా అంది సీమ.

"థాంక్స్ సీమా ..." మహిమ మనస్ఫూర్తిగా అంది.  "ఓకే డన్ ! ఇవాళ మీతో వచ్చి ఇల్లు చూసి, రేపు లగేజ్ తెచ్చుకుంటా".

"సరే.  అలా అయితే ఓ అరగంట రిసెప్షన్‌లో కూర్చో పని పూర్తిచేసి వస్తా".

మహిమ రిసెప్షన్ వైపు నడిచింది.  సీమ వచ్చేలోగా ఓసారి ఆఫీసంతా

చుట్టి రావాలనిపించింది. రిసెప్షన్‌లో అడిగింది. ఆమె నవ్వి తల ఊపి "ఫిఫ్త్‌ఫ్లోర్ నుండి మొదలుపెట్టండి. విజువల్ సెక్షన్! ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది" రిసెప్షనిస్ట్ సలహా ఇచ్చింది. లిఫ్ట్‌లో ఐదో అంతస్తుకి వెళ్ళింది మహిమ.

పెద్ద కార్పోరేట్ ఆఫీసు లెవల్లో ఎంతో ఆధునికంగా ఉంది ఆఫీసు. ఐదో అంతస్తు మొత్తం విజువల్స్. అంటే చాలామటుకు ఇండోర్‌లో చిన్న చిన్న యాడ్స్ షూట్ చేస్తూ ఉంటారు. వంటగది, బాత్‌రూమ్, డాక్టర్ ఛాంబర్ ... లాంటి వాటిల్లో ప్రకటనలకి సరిపోయే చిన్న చిన్న సెట్స్ కొన్ని, స్టూడియోలు, మేకప్ రూములు, రకరకాల ఆర్టిస్ట్‌లు మేకప్‌లతో, మెడలో ఐడెంటిటీ కార్డులు వేలాడేసుకుని ఎవరి పనులతో వారు బిజీగా ఉన్నారు. ఓ చోట ఏదో షూటింగ్ జరుగుతోంది. లైట్స్ ఆన్, కెమెరా అంటూ మాటలు వినిపిస్తున్నాయి. కొందరమ్మాయిలు, జూనియర్ ఆర్టిస్ట్‌లు కాబోలు చేతిలో కాగితాలు చూసుకుంటూ స్క్రిప్టు కాబోలు చదువు కుంటున్నారు. కట్ ... లైట్సాఫ్ ... నిశ్శబ్దంగా స్టూడియో తలుపులు మూసి మిగతా ఆఫీసు అంతా తిరిగింది.

నాలుగో ఫ్లోర్‌లో విజువల్స్ చూస్తూ, మార్పులు చేర్పులు చేసుకుంటూ ఎవరి పనిలో వారున్నారు. షూట్ అయి వచ్చిన ప్రకటనలని ఏ చిన్న తప్పు లేకుండా చూస్తూ, ఎడిట్ చేస్తూ, నెంబర్లేస్తూ, పేర్లురాస్తూ, పై అధికార్ల చేత ఓకే చేయించాక టీ.వి.లకి, ప్రింట్ మీడియాకి వెళ్ళాల్సిన సెక్షన్ల వారీగా సి.డి.లు ర్యాక్‌ల నిండా సర్దివున్నాయి.

మూడో ఫ్లోరంతా క్రియేటివ్, కమ్యూనికేషన్ సెక్షన్. ప్రతివాళ్ళ ప్రకటనలకి కావల్సిన స్క్రిప్టులు తయారుచేస్తూ, కంప్యూటర్లతో కుస్తీపడుతున్నారు. తను పని చేయబోయేది ఈ సెక్షన్ అన్నమాట. కొత్తగా ఆర్డరు వచ్చిన ప్రకటనలకి, ప్రోడక్టులకి స్క్రిప్టు సిద్ధమయ్యేది ఇక్కడే. వివిధ ప్రకటనల విజువల్స్ తయారు చేసే డైరెక్టర్స్, ప్రొడ్యూసర్లు, ఎడిటర్లు, మ్యూజిక్, ఆర్టిస్టులు అంతా విజువల్ డిపార్ట్ మెంట్ కిందకి వస్తారు. ముద్రా కమ్యూనికేషన్స్‌లో ట్రైనింగ్ పీరియడ్‌లో ప్రతి డిపార్ట్‌మెంట్, సెక్షన్స్ గురించి చెపుతారు. వాళ్ళ సెక్షన్స్‌తోటే కాక అన్ని

సెక్షన్స్‌తో ఇంటరాక్షన్ ఉంటుంది. ఆఖరి నిమిషంలో ఏ డైరెక్టరుకో ఇంకో మంచి ఐడియా తట్టి స్క్రిప్టులో మార్పులు చేర్పులు సూచించవచ్చు. సి.డి. వచ్చాక ఓకే చేసే ముందు తాము ఇచ్చిన స్క్రిప్టుకి అనుగుణంగా యాడ్ తయారయిందో లేదో, భావం సరిగ్గా ప్రజెంట్ చేశారో లేదో చూసి సంతృప్తి చెందాకే ఓకే చెయ్యాలి. అలాగే ప్రకటనకి కావల్సిన ఖర్చుకి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ శాంక్షన్ తీసుకోవాలి. క్రియేటివ్ డిపార్ట్‌మెంట్‌లో భారతీయ భాషలన్నింటిలోకి ప్రకటనలు తయారవు తాయి. ముందు ఇంగ్లీషు తయారుచేసి తరువాత తర్జుమా చేస్తారు కాపీరైటర్స్. దాన్ని పర్యవేక్షించడానికి ఒక సీనియర్ రైటరుంటారు.

రెండో ఫ్లోర్ అంతా అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్. ఛైర్మన్, డైరెక్టర్లు, ఫైనాన్స్ డైరెక్టర్, అకౌంట్స్ విభాగాలున్నాయి.

ఫస్ట్‌ఫ్లోరంతా అవుట్‌డోర్ యూనిట్. సామాన్లు, ప్రొడక్షన్ మెటీరియల్, స్టోర్స్, క్యాంటిన్ అన్నీ ఉన్నాయి. అండర్ గ్రౌండ్ పార్కింగ్‌లో షూటింగ్ వ్యాన్స్, అందరి కార్లకి పార్కింగ్ ప్లేస్‌లు అలాట్ చేసి ఉన్నాయి.

అంతా చుట్టివచ్చేసరికి సీమ వచ్చింది. "సారీ ! కాస్త ఆలస్యం అయింది. పద వెడదాం" అంది.

"ఫరవాలేదు, ఆఫీసంతా చూసి వచ్చాను ఈలోగా ..."

"ఇదో సముద్రం. మొత్తం నాలుగు వందల స్టాఫ్ ఉన్నారు. కాంట్రాక్ట్ ఆర్టిస్టులు కాక ఎవరెవరో కూడా సరిగా గుర్తుండరు, ఒకే ఆఫీసులో పనిచేస్తున్నా. అపార్ట్‌మెంట్‌లో కలిసి ఉన్నవాళ్లం స్నేహితులవుతాం. మిగతా అంతా పని వరకే పరిచయం. పద వెడదాం" స్కూటీ స్టాండ్ వైపు నడిచింది.

"ఓ స్కూటీ ఉందా ?"

"ఆ ... అపార్ట్‌మెంట్‌కి ఇక్కడికి ఒక కిలోమీటరు కూడా ఉండదు. నడిచే దూరం కాదు. రోజూ ఆటోలకి, క్యాబ్‌లకి ఎక్కడ ఖర్చుపెట్టగలం. నీకు స్కూటీ నడపడం వచ్చా ..."

**సశేషం**

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.



# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## జూలై 2020

శ్రీ శార్వరి ఆషాఢ శు దశమి నుండి శ్రావణ శు ద్వాదశి వరకు

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిథి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | **School Holidays**<br>Vic: 27 Jun – 12 Jul<br>NSW: 06 Jul – 19 Jul | **5●**<br>శు పూర్ణిమ 14:38<br>మూల 3:49<br>వ 2:17 - 3:49<br>వ 13:16 - 14:51 | **12**<br>బ సప్తమి 20:13<br>ఉత్తరాభాద్ర 12:46<br>వర్జ్యం లేదు | **19**<br>బ త్రయోదశి 5:5<br>మృగశిర 1:52<br>వ 10:24 - 12:2 | **26**<br>శు షష్ఠి 13:56<br>హస్త 17:5<br>వ 2:36 - 4:5 |
| **సోమ**<br>రా - 7:30 to 9:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 7:01 16:56<br>8 7:00 16:59<br>15 6:58 17:03<br>22 6:55 17:08<br>29 6:50 17:12 | **6**<br>బ పాడ్యమి 13:48<br>పూర్వాషాఢ 3:27<br>వ 11:32 - 13:9 | **13**<br>బ అష్టమి 22:34<br>రేవతి 15:45<br>వ 2:15 - 4:3 | **20●**<br>బ చతుర్దశి 4:36<br>ఆర్ద్ర 2:15<br>వ 14:3 - 15:38 | **27**<br>శు సప్తమి 11:36<br>చిత్ర 15:30<br>వ 0:33 - 2:3<br>వ 20:48 - 22:19 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 7:36 17:12<br>8 7:35 17:15<br>15 7:33 17:20<br>22 7:28 17:25<br>29 7:23 17:30 | **7**<br>బ విదియ 13:29<br>ఉత్తరాషాఢ 3:42<br>వ 7:49 - 9:27 | **14**<br>బ నవమి పూర్తి<br>అశ్విని 18:34<br>వ 14:6 - 15:53 | **21**<br>బ అమావాస్య 3:31<br>పునర్వసు 1:52<br>వ 9:35 - 11:7 | **28**<br>శు అష్టమి 9:25<br>స్వాతి 14:13<br>వ 19:33 - 21:4 |
| **బుధ**<br>రా - 12:00 to 13:30 | **1** ఆషాఢ<br>శు దశమి 0:18<br>శు ఏకాదశి 21:53<br>స్వాతి 8:37<br>విశాఖ 7:4<br>వ 8:15 - 8:9<br>వ 12:40 - 14:16 | **8**<br>బ తదియ 13:43<br>శ్రవణం 4:24<br>వ 8:37 - 10:19 | **15**<br>బ నవమి 0:50<br>భరణి 21:7<br>వ 5:12 - 6:58 | **22** శ్రావణ<br>శు పాడ్యమి 1:51<br>శు విదియ 23:47<br>పుష్యమి 1:0<br>ఆశ్లేష 23:47<br>వ 13:9 - 14:40<br>వర్ష ఋతువు | **29**<br>శు నవమి 7:26<br>విశాఖ 13:3<br>వ 16:54 - 18:27 |
| **లక్ష్మి**<br>రా - 13:30 to 15:00 | **2**<br>శు ద్వాదశి 19:40<br>విశాఖ 7:4<br>వ 10:50 - 12:21 | **9**<br>బ చవితి 14:38<br>ధనిష్ఠ 5:43<br>వ 13:31 - 15:15 | **16**<br>బ దశమి 2:42<br>కృత్తిక 23:23<br>వ 10:15 - 12:0 | **23**<br>శు తదియ 21:29<br>మఖ 22:13<br>వ 11:0 - 12:30 | **30**<br>శు దశమి 5:43<br>అనురాధ 12:9<br>వ 17:38 - 19:12 |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | **3**<br>శు త్రయోదశి 17:40<br>అనురాధ 5:41<br>వ 11:2 - 12:34 | **10**<br>బ పంచమి 16:6<br>శతభిషం 7:43<br>వ 14:45 - 16:30 | **17**<br>బ ఏకాదశి 4:7<br>రోహిణి పూర్తి<br>వ 16:26 - 18:8 | **24**<br>శు చవితి 19:1<br>పుబ్బ 20:28<br>వ 5:38 - 7:7 | **31** శ్రావణ<br>శు ఏకాదశి 4:14<br>జ్యేష్ఠ 11:37<br>వర్జ్యం లేదు |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **4**<br>శు చతుర్దశి 15:55<br>జ్యేష్ఠ 4:38<br>వర్జ్యం లేదు | **11**<br>బ షష్ఠి 18:4<br>పూర్వాభాద్ర 10:5<br>వ 20:45 - 22:32 | **18**<br>బ ద్వాదశి 4:58<br>రోహిణి 0:57<br>వ 6:46 - 8:25 | **25**<br>శు పంచమి 16:24<br>ఉత్తర 18:47<br>వ 3:10 - 4:39 | **Festivals & Holidays**<br>05 – Vyasa Poornima<br>31 – Varalakshmi Vratam |

kruthavan poundareekantham maha mantra visaradaan |
Sri yananda gurum vande aahithagni saarvabhoumaan ||

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం: గుప్పెడు మనసు

సంగీతం: శ్రీ ఎం ఎస్ విశ్వనాథన్

సాహిత్యం: శ్రీ ఆత్రేయ

గానం: శ్రీ మంగళంపల్లి బాలమురళి కృష్ణ

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు

కల్లలు కాగానే కన్నీరౌతావు

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

ఓ మూగ మనసా

చీకటి గుహ నీవు చింతల చెలి నీవు

నాటక రంగానివే మనసా తెగిన పతంగానివే

ఎందుకు వలచేవో ఎందుకు వగచేవో

ఎందుకు రగిలేవో ఏమై మిగిలేవో

ఎందుకు రగిలేవో ఏమై మిగిలేవో

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

ఓ మూగ మనసా

కోర్కెల సెల నీవు కూరిమి వల నీవు

ఊహల ఉయ్యాలవే మనసా మాయల దెయ్యానివే

లేనిది కోరేవు యున్నది వదిలేవు

ఒక పొరపాటుకు యుగములు పొగిలేవు

ఒక పొరపాటుకు యుగములు పొగిలేవు

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

తలపులు ఎన్నెన్నో కలలుగ కంటావు

కల్లలు కాగానే కన్నీరౌతావు

మౌనమే నీ భాష ఓ మూగ మనసా

ఓ మూగ మనసా .......

https://www.youtube.com/watch?v=zPv2SJ5Q2KY

❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

# INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

## What we do for Students

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

# కనూ కక కలు

శ్రీ సరసి, హైద్రాబాద్




"పరీక్షిత్తు తనకి మరణం తథ్యం అని తెలియగానే చుట్టూ కందకం తవ్వించి, మధ్యలో వొంటి స్తంభం మేడ కట్టుకుని దాక్కున్నాడు. అయినా నిమ్మపండులో వచ్చి కాటేసాడు తక్షకుడు. అంటే అతనికి భూమ్మీద నూకలు చెల్లిపోయాయన్నమాట! నూకలున్నంత కాలం ఎన్ని వైరసులూ, మహమ్మారులూ వచ్చినా మనం ఖచ్చితంగా బతుకుతాం…" టీవీలో ప్రవచనం చెబుతున్నా రొకాయన. వెంకమ్మ హడావుడిగా కోడల్ని పిలిచి అడిగింది. "ఇంట్లో నూకలున్నాయా?" అని. లేవంది కోడలు. కంగారుపడిపోయి మనవణ్ణి పంపించి అర్జెంటుగా నాలుక్కిలోల నూకలు తెప్పించి, డబ్బాలో పోసింది వెంకమ్మ. "ఇవి నా నూకలు! ఉప్మాలకీ వాటికీ వాడొద్దు. కావాలంటే మీరూ దాచుకోండి మీ నూకలు! నావి మాత్రం పనిమనిషి క్కూడా ఇవ్వొద్దు" ఆర్డరేసింది. " అలాగే! మన పనిమనిషి నూకలు తినదు లెండి" అంది కోడలు.

పొద్దున్నే పక్కింటావిడ గోడమీంచి "అమ్మాయ్, ఓ గ్లాసుడు ఉప్పుడు నూకుంటే ఇస్తావ్?" అంది. "కావాలంటే కందిపప్పో, కారప్పొడో పట్టుకుపో. నూకలు మాత్రం అడక్కు" గట్టిగా అరిచింది వెంకమ్మ వెనకనించి. పక్కావిడ జడుసుకుని గోడ కిందికి జారిపోయింది, ఎందుకరిచిందో అర్థం కాక.

పనిమనిషి మొగుడు గుమ్మంలో కొచ్చి నిలబడ్డాడు. వెంకమ్మ గుర్తు పట్టలేదు. "నేనండీ నూకరాజుని. రేపు మా ఆవిడ పనిలోకి రాదండి. నూకాలమ్మ జాతరండి!" అన్నాడు.

'నూక' అన్న మాట వినబడేసరికి ఉలిక్కిపడుతోంది వెంకమ్మ. దేవుడేవన్నా ఇలా గుర్తు చేస్తున్నాడా తనకి? సాయంత్రం సత్యవతొచ్చింది. పిల్లలు సెల్ ఫోనుల్లో ఆటలాడటం చూసి "కలికాలం! మనం ఈ ఆటలెఱుగుదుమా? వామనగుంటలు, పులీమేకా,

నూకలిస్తా మేకలు కాస్తావా..ఇవే కదమ్మా" అంది. వెంకమ్మ వెంటనే లేచి వొంటింట్లోంచి నూకల డబ్బా తెచ్చుకుని హాల్లో ఎదురుగా కనిపించేలా పెట్టుకుంది.

మర్నాడు కోడలితో " రాత్రినించి ఒకటే తలనొప్పి వికారమూను. నా నూకలేవన్నా పురుగు పట్టేయేమో చూడు!" అంది. కోడలు నవ్వుకుని డబ్బాలోకి చూసి, "చక్కగా ఉన్నా యత్తయ్యా. అయినా ఓసారి బావు చేస్తాలెండి" అంది. నూకల్ని బావు చేసిన మరుక్షణం "ఇప్పుడు తలనెప్పి తగ్గి, హాయిగా వుందేవ్" అంది వెంకమ్మ ఆనందంగా.

ఆ రోజు అర్ధరాత్రి గట్టిగా అరుపులు! కొడుకూ కోడలూ పరుగెత్తు కొచ్చారు. "నూకలు! నా నూకలు!" కలవరిస్తోంది వెంకమ్మ. " భయం లేదమ్మా. నీకు నూకలేం చెల్లిపోవు! ఇంట్లో ఉన్న వాళ్ళని కరోనా ఏమీ చెయ్యదు. అయినా జాతకం ప్రకారం నువ్వింకా ఇరవై ఏళ్ళుంటావు" అన్నాడు కొడుకు.

ప్రతిరోజూ రెండు పేజీలు రామకోటి రాసి గాని పడుకోదు వెంకమ్మ. కోడలు ఓసారి యధాలాపంగా చూస్తే 'శ్రీ రామ' బదులు కొన్ని చోట్ల 'నూకలు నూకలు' అని రాసుంది. "ఏదో ఒకటి చెయ్యండి. లేకపోతే అత్తయ్యకి నూకల పిచ్చి పెట్టుకునేలా ఉంది" అంది భర్తతో ఆమె.


మర్నాడు ఇంట్లో అందరికీ హెచ్చరికలు జారీ చేసాడు కొడుకు. "రేపట్నుంచి ఇంట్లో ఎవరూ వైరస్ గురించి కానీ, నూకల గురించి కానీ అసలు మాట్లాడకూడదు! ముఖ్యంగా 'నూ' అక్షరం 'క' అక్షరం వినబడ్డానికి వీల్లేదు కొంపలో! అవి నిషిద్ధాక్షరాలు! అవి లేని పదాలతోనే మాట్లాడుకోవాలి!" అని.


సాయంత్రం బజారుకెళ్లి అక్కడ నించి భార్యకి ఫోన్ చేసాడు. "ఏమే! దుకాణంలో ఉన్నాను. లిస్టులో కందిపప్పు, పెసరపప్పు, పంచదార రాసావు. చాలా ఇంకేవన్నా కావాలా?"

" మరిచిపోయానండోయ్. ' కవి - కల్లి - కనూ - కక రెండు కిలోలు తెండి." అంది భార్య.

పక్కనే ఉన్న వెంకమ్మ ఫకాలున నవ్వింది. "కచా - కల్యా- కల్లే!" అంది.




SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by: DSLRCREW

# హార్ట్ టచింగ్.....పంచ్ ఏది?

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

ఇద్దరు రచయితలు, వెంకట్రావు, సుబ్బారావు ఎదురుపడ్డారు. కలిసి మాట్లాడుకుంటున్నారు.

వెంకట్రావు: ' ఏమోయ్, సుబ్బారావ్! నేను కథలు చాలా బాగా రాస్తానని అందరూ తెగ మెచ్చుకుంటారు. కాని నీ కథలే ఎక్కువ పడుతున్నాయేమిటి?'

సుబ్బారావు: ' నేను సంపాదకులు చెప్పినట్టు తు.చ. తప్పకుండా రాస్తాను.'

వెంకట్రావు: ' అంటే సంపాదకులే కథ చెప్పి నీ చేత రాయిస్తారా ఏమిటి?'

సుబ్బారావు: ' ఛి, ఛీ, అదేంకాదు. హార్ట్ టచింగ్ తో, పంచ్ పెట్టి రాయమంటారు. అందుకే అన్నీ పడుతున్నాయి.'

వెంకట్రావు: ' అంటే ప్రతి కథా అలా ఎలా కుదురుతుందయ్యా? కష్టం కదా?'

సుబ్బారావు: ' ఈ మాటే నేను సంపాదకులతో అంటే, మనసుంటే మార్గముంటుంది అన్నారు. అప్పుడు మనసు పెట్టి ఆలోచిస్తే అదేదో జ్ఞానోదయం లాగ మార్గోదయం కలిగింది.'

వెంకట్రావు: ' బాబ్బాబు, ఆ మార్గోదయమేమిటో నాకూ చెబుదూ.'

సుబ్బారావు: ' కథ తీసికెళ్ళి నిద్రపోతున్న సంపాదకుని హార్టు మీద పెడతాను. హార్టుకి టచ్ కాగానే నిద్రలోంచి లేచి, కథ పేజీ మడతల్లో వున్నది చూసి, చాల్లే అనుకుని సంతృప్తి చెందుతారు. తరవాత పంచి పెడతాను. వారు కట్టుకునే పంచెలన్నీ నేనిచ్చినవే. ఇహ, పోటీ కథలకైతే ఘనంగా హార్ట్ టచ్ చేసి, పట్టుపంచెతో సత్కరిస్తాను. అందుకే మొదటి బహుమతి నాకే వస్తుంది.'

చాలీ చాలని, బొటాబొటీగా వచ్చే జీతంతో సంసారాన్ని నడుపుతున్న వెంకట్రావు తను రాసే కథలన్నా వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడవుతాయనుకుని, తన బుద్ధిబలంతో ప్రొఫెషనల్ రైటర్ అవుదామనుకున్న వెంకట్రావు, తన కథలకి హార్ట్ టచింగ్, పంచ్ లు పెట్టే తాహతు తనకు లేదని నిరాశగా వేదాంత ధోరణిలో ఓ వెర్రినవ్వోటి నవ్వుకున్నాడు.

పాపం, ఇంట గెలిచినా రచ్చ గెలవలేని ఆ గొప్ప రచయిత!!






Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# తండ్రి మనసు

**శ్రీ తెన్నేటి శ్యామకృష్ణ**

కణ్వుడు ముని, తాపసి, పెంచిన ప్రేమ గుండె పెనవేసి
శకుంతలను తన పెనిమిటి కడ కంపిన ఆ పొద్దు
తండ్రి మనస్సేమిటొ తానుగ ఆస్వాదించి
కావ్యంగా వెలయించిన నాన్నతనం,
మరువము అనవరతం!
కవి భారవి వ్యధ, ఒక కథ
తన ఘనతని గుర్తించని తండ్రి పెదవి విరుపులో
తనకగుపించని ఒక మౌన, మర్మ భాష్యం—
పొగడ్త ఒక అగడ్త, దానితో జాగ్రత!
తాత్పర్యం తెలిసి, తన మనసును అరిసి,
కన్నీళ్ళ పొరవడిలో తిలకించిన తండ్రి మనసు మర్మం!
తన తనయకు ఇందిరకు, తనకూ వారధిగా
కటకటాల కావల సారించిన లేఖావాహినిగా
ప్రపంచ పరిచయమొక విహంగ వీక్షణంగా
తండ్రి ప్రేమ రంగరించి నెహ్రూ అందించిన దదొక చరిత్ర!
తండ్రి పాత్రలో కడుగిడిన తనయుని కదొక అబ్బురం,
ప్రేమా-బాధ్యతల నడుమ నాడు తండ్రి సాధించిన సమన్వయం!
తల్లి ప్రేమ జగద్విదితం; తండ్రి ప్రేమ, తన మనసుకే పరిమితం!

❖❖❖❖❖



❖❖❖❖❖

తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org



## బాలవాహిని

## చేతి వేళ్ళ పాట

*chEti vELLa pATa*



చుట్టాల సురభి – బొటన వేలు

*chuTTAla surabhi - boTana vElu*

కొండేలా కొరివి – చూపుడు వేలు

*konDEla korivi - chUpuDu vElu*

పుట్టు సన్యాసి – మధ్య వేలు


*puTTu sanyAsi - madhya vElu*

ఉంగరాల భోగి – ఉంగరపు వేలు

*ungarAla bhOgi - ungarapu vElu*

పెళ్ళికి పెద్ద – చిటికెన వేలు

*peLLiki pedda - chiTikena vElu*



# ఏ గడప మేలు?

*E gaDapa mElu?*



గడపలన్నిటి లోన ఏ గడప మేలు?

మాహాలక్ష్మి నర్తించు మా గడప మేలు.

*gaDapalanniTi lOna E gaDapa mElu?*
*mAhalaxmi nartinchu mA gaDapa mElu.*



అరుగులన్నిటి లోన ఏ అరుగుమేలు?

అతిథులందరు చేరు మా అరుగు మేలు.

*arugulanniTi lOna E arugumElu?*
*atithulandaru chEru mA arugu mElu.*

❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536   Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au


BIRYANI HOUSE
PARADISE
Biryani House
BIRYANI HOUSE
14 George Street North Strathfield
Open 7 Days for Lunch and Dinner
Call us : 0297635282

❖❖❖❖❖




08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖






❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ

